# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 228 | గురువారం 14 -08 -2025 | పేజీలు : 12 | వెల-3




## నిండు నిర్లక్ష్యం

మధుసూదన్‌రావు పడిన మ్యాన్‌హోల్ ఇదే

కార్పొరేషన్ అధికారుల అలక్ష్యానికి ముగ్గురు మృతి

కొత్తపేటలో ఇద్దరు.. గుణదలలో మరొకరు

వర్షపు నీటిలో కనిపించని మ్యాన్‌హోల్స్, డ్రెయిన్లు

కొత్తపేట మ్యాన్‌హోల్‌లో పడి టీడీపీ నేత..

వర్షపునీటిలో పడి మరొకరు..

గుణదలలో రోడ్డుపై నేలకొరిగిన చెట్టును ఢీకొని..

అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

మ్యాన్‌హోల్‌లో మునిగిపోయి..

2లో



## సదరం.. బేరం..!

దివ్యాంగ పింఛనదారుల్లో అనర్హులను ఏరి వేయాలన్న ప్రభుత్వ నిర?యం కొందరు వైద్యులకు కాసులు కురిపిస్తోంది. దివ్యాంగ సర్టిఫికెట్ల రీవెరిఫికేషనలో కాసులు పిండుకుంటున్నారు. పింఛన లబ్ధిదారుల నుంచి వేల రూపాయలు గుంజుతున్నారు. ఎంత ఎక్కువ డబ్బు ఇస్తే.. వైకల్యం లేకున్నా కోరినంత పర్సెంటేజీ నమోదు చేస్తున్నారు. ఏళ్లుగా పింఛన తీసుకుంటున్న అర్హులైన దివ్యాంగులు కాసులు ఇచ్చుకోకపోవడంతో అడ్డ గోలుగా అనర్హులని తేల్చారు.

దివ్యాంగ సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్‌లో కాసుల వేట

కాసులిచ్చుకున్న వారికి అధిక శాతం

లేదంటే.. అర్హులకూ అన్యాయం

పోలియో బాధితులకూ వైకల్య శాతం తగ్గింపు

సర్టిఫికెట్లు రద్దు

-మిగతా2లో

## ప్రధాని మోదీ ఓట్ల దొంగ

దొంగ ఓట్లతో బీజేపీ 70 స్థానాలను గెలుచుకుంది

మూడోసారి అధికారంలోకి రావడానికి అదే కారణం

మారుమూల లోక్‌సభ నియోజకవర్గాలే వారి లక్ష్యం

30ఏళ్లుగా దొంగ ఓట్లను పెంచుకుంటూ పోతోంది

దేశ ప్రజల కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీకిఏపీ, తెలంగాణ ప్రజలు మద్దతుగా నిలవాలి

2లో



పధాని నరేంద్ర మోదీ ఓట్ల దొంగ అని, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడానికి దొంగ ఓట్లే కారణమని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) ఆరోపించారు. ఈ ఓట్ల చోరీపై ఎన్నికల సంఘానికి, బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

## జగన్ 'ఓట్ల చోరీ' ఆరోపణలను తిప్పికొట్టిన మంత్రి నారా లోకేశ్



'నోట్ల చోరీ' వల్లే వైసీపీ ఓటమి పాలైందని ఘాటు విమర్శ

తమకు ప్రజలతోనే అసలైన 'హాట్‌లైన్' ఉందని స్పష్టీకరణ

మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీకి తిరిగి అగ్రస్థానం

డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్ర ప్రగతి ఖాయమని ధీమా

వైసీపీ అధ్యక్షుడు జగన్ చేస్తున్న 'ఓట్ల చోరీ' ఆరోపణలపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఎన్నికల్లో ఓటమికి సాకులు వెతకడం మానుకోవాలని, 'నోట్ల చోరీ' వల్లే ప్రజలు వైసీపీని తిరస్కరించారని ఆయన ఘాటుగా విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఆయన సోషల్ మీడియా వేదికగా జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు.తమ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలతోనే నిజమైన 'హాట్‌లైన్' ఉందని లోకేశ్ అన్నారు. పదేపదే తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఫలించవని స్పష్టం చేశారు. "ఓట్ల చోరీ జరిగిందని చెప్పడం కాదు.. వరుస కుంభకోణాల్లో మీరు చేసిన నోట్ల చోరీ వల్లే ఓడిపోయారు.

-మిగతా2లో



'సుపరిపాలనలో తొలి అడుగు'తో రికార్డు సాధించాం.. చాలా చోట్ల బాగా జరిగింది

13 నియోజకవర్గాల్లో వెనుకబాటు.. అక్కడి ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులను సంజాయిషీ కోరాలి

'స్త్రీ శక్తి'తో 90 హామీలు నెరవేర్చినట్లే.. దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత పార్టీ శ్రేణులదే

'సూపర్ సిక్స్ సూపర్ హిట్' పేరుతో 25న అనంతలో భారీ సభ: చంద్రబాబు

టీడీపీ కేంద్ర కార్యాలయానికి రాక.. పల్లా, లోకేశ్‌లతో సమావేశం

పార్టీ కార్యక్రమాలపై సుదీర్ఘ సమీక్ష.. కార్యకర్తల సంక్షేమంపై ఆరా

-మిగతా2లో

## 40 రోజుల్లో 1.20 కోట్ల ఇళ్లకు

'రాష్ట్రవ్యాప్తంగా 1.50 కోట్ల ఇళ్లు ఉంటే 40 రోజుల్లో 1.20 కోట్ల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని మన పార్టీ శ్రేణులు తెలియజేశాయి. దేశంలో ఏ అధికార పార్టీ కూడా ఈ స్థాయిలో ప్రజల్లోకి వెళ్లిన దాఖలా లేదు. మంచి చేశాం కాబట్టే ధైర్యంగా వారిలోకి వెళ్లగలిగాం' అని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన ఆయన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి లోకేశ్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీ నిర్దేశించిన కార్యక్రమం 'సుపరిపాలనలో తొలి అడుగు'పై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమం చాలా చోట్ల ఎంతో బాగా జరిగినా 13 నియోజకవర్గాల్లో సరిగా జరగలేదని.. అక్కడి ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులకు లేఖలు రాసి ఏ కారణాలతో తిరగలేకపోయారో, ఎందుకు వెనుకబడ్డారో సంజాయిషీ కోరాలని చంద్రబాబు పల్లాను ఆదేశించారు. నామినేటెడ్ పదవుల్లో ఎమ్మెల్యేలు సిఫారసు చేసిన వారితోపాటు పార్టీ

### బంగాళాఖాతంలో అల్పపీడనం



12లో

### లోకేశ్ నియోజకవర్గంలో సందడి చేసిన నారా బ్రాహ్మణి...

12లో





## వర్షంతోనే వాయిదా పడిందా?

- బీసీ గర్జనపై బీఆర్ఎస్‌లో చర్చ
- అధిష్ఠా'నం మనసు మార్చుకుందని ప్రచారం
- నిర్వహిస్తారా.. లేదా అని అనుమానం

2లో

బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బీఆర్ఎస్ తలపెట్టిన బీసీ సదస్సు వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు వాయిదా పడడంపై జిల్లావ్యాప్తంగా చర్చ జరుగుతోంది. వర్షం పడే అవకాశాలున్నాయంటూ రెండుసార్లు సభను వాయిదా వేశారు. ఇందుకు కారణం వర్షం కాదని, మరేదో ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని కేసీఆర్ తనయ కవిత డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమెను కొద్ది నెలలుగా దూరం పెడుతూ వస్తున్న పార్టీ అగ్రనేతలకు ఈ సదస్సులు నిర్వహించడం ఇష్టం లేదనే ప్రచారం జరుగుతోంది. అందుకే సభను వాయిదా వేస్తున్నారని చర్చించుకుంటున్నారు. భారీ సభలు నిర్వహించి బీఆర్ఎస్



## వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు వద్దు

భవిష్యత్తు అంతా గ్రీన్ ఎనర్జీదే

ఏపీని గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా తీర్చిదిద్దాలి

ఇంధన రంగంపై స్వల్ప, మధ్య, దీరెకాల ప్రణాళికలు

పునరుత్పాదక ఎనర్జీలో ఖర్చు తగ్గించడం కీలకం

విద్యుత్ చార్జీల భారం వేయడానికి వీల్లేదు

విద్యుత్ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

2లో

### 79వ స్వాతంత్ర్య దినోత్సవం: రేపు జాతినుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం



79వ స్వాతంత్ర్య దినోత్సవం సందరరేగా రేపు జాతినుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

ఎల్లుండి ఎర్రకోట నుంచి ప్రసంగించనున్న ప్రధాని నరేంద్ర మోదీ

దేశ రాజధాని ఢిల్లీలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

పలు కీలక ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధింపు - ఉదయం 4 గంటల నుంచే మెట్రో ప్రత్యేక సర్వీసులు

# సదరం. బేరం..!

**ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు** వైసీపీ హయాంలో పింఛన్ల మంజూరులో విచ్చలవిడిగా వ్యవహరించారన్నది బహిరంగ రహస్యమే. అర్హతతో సంబంధం లేకుండా ఆ పార్టీ నాయకులు చెప్పిన వారికే పింఛన్లు మంజూరు చేశారు. ఆ అక్రమాలకు కూటమి ప్రభుత్వం చెక్ పెట్టాలనుకుంది. అనర్హ దివ్యాంగ పింఛన్లు తొలగించాలని నిర?యం తీసుకుంది. ఆ మేరకు రీవెరిఫికేషనకు ఆదేశించింది. ప్రత్యేక సదరం శిబిరాలు నిర్వహిస్తూ.. వైద్యులతో సర్టిఫికెట్ల వెరిఫికేషన చేయిస్తోంది. అనర్హుల పింఛన్లు తొలగించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి కొందరు వైద్యులు తూట్లు పొడుస్తున్నారు. కాసులే పరమావధిగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. కాసులిస్తే అనర్హులకు వైకల్య శాతం అధికంగా నమోదు చేస్తున్నారు. కాసులివ్వని అర్హుల సర్టిఫికెట్లను ఏకంగా రద్దు చేస్తున్నారు. పోలియో బాధితులు సర్టిఫికెట్లను సైతం రద్దు చేస్తూ జాబితాను సచివాలయాలకు పంపారు. ఆ జాబితాను చూసి అర్హులు అవాక్కవుతున్నారు. కాసులివ్వలేదని దివ్యాంగులకు అన్యాయం చేస్తారా అని జనం ఆవేదన చెందుతున్నారు. శింగనమల మండలంలో దివ్యాంగ పింఛన్లు 1203 ఉండగా.. ఏకంగా 300 వరకు అర్హుల సరిఫికెట్లను రద్దు చేసినట్లు సమాచారం.

**మధ్యవర్తుల ద్వారా వసూళ్లు** దివ్యాంగ సర్టిఫికెట్ల రీవెరిఫికేషనలో కొందరు దళారీల అవతారమెత్తారు. డబ్బులు వసూలు చేసి, ఆ మేరకు దివ్యాంగ శాతం వేయించారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. పుట్లూరు మండలంలో ఇద్దరు ఆర్ఎంపీలు పింఛనదారులకు సదరం సర్టిఫికెట్లు ఇప్పిస్తామంటూ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బు వసూలు చేసి, మండలవ్యాప్తంగా వందల సంఖ్యలో సదరం సర్టిఫికెట్లు ఇప్పించారని తెలుస్తోంది. ఆ ఇద్దరు ఆర్ఎంపీలకు.. కొందరు ప్రభుత్వ వైద్యులతో పరిచయాలు ఉండడంతోనే ఈ దందా సాగుతున్నట్లు సమాచారం. శాతానికి ఇంత సొమ్ము అంటూ ధరలు నిర?యించి, వసూలు చేస్తున్నారు. వైకల్యం 60శాతం నమోదు చేయాలంటే రూ.20 వేలు, 70శాతానికి రూ.30వేలు, 80 శాతానికి రూ.40వేలు వసూలు చేస్తున్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి ప్రభుత్వం పింఛన రూ.15వేలు ఇస్తుండడంతో వీరికి సర్టిఫికెట్ ఇప్పించాలంటే రూ.50వేల నుంచి 70వేల వరకు వసూలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఓ గ్రామంలో ఏకంగా లక్షరూపాయల మేర ముట్టజెప్పారని తెలుస్తోంది. సుమారు 15 గ్రామాల్లో వీరు వైద్యం చేయడానికి వెళుతూ ఎవరికి పింఛనరాలేదంటూ ఆరాతీస్తున్నారు. వారి వివరాలను తీసుకుని సదరం సర్టిఫికెట్ కోసం ఆర్ఎంపీలే స్వయంగా దరఖాస్తు చేస్తున్నారు. అధిక శాతం అనర్హులకే చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆ ఆర్ఎంపీలకు డిమాండ్ పెరిగిందని ఆయా గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు. వారి వద్దకు క్యూ కడుతున్నారని మండలంలో చర్చించుకుంటున్నారు. గతంలో ఓ ఆర్ఎంపీపై ఇలాంటి ఆరోపణలు రావడంతో వైద్యశాఖ అధికారులు అతడిపై నివేదికలు పంపినా చర్యలు శూన్యం. దీంతో ఆర్ఎంపీలు పేట్రేగిపోతున్నారు.

**కన్ను లేకున్నా..** సొదనపల్లి గ్రామానికి చెందిన సి అంజనమ్మకు ఒక కన్ను లేకపోవడంతో సదరం క్యాంపులో అప్పట్లో వైద్యులు 43 శాతం పర్సెంటేజీతో ధ్రువీకరణ పత్రం ఇచ్చారు 8 ఏళ్లుగా సోదనపల్లి సచివాలయంలో ఐడి నంబర్ 11263633 8తో పింఛన తీసుకుటున్నా. నా కొడుకు అనంతపురంలో వెరిఫికేషన శిబిరానికి తీసుకెళ్లాడు. నా దివ్యాంగ ధ్రువీకరణ పత్రం రద్దు చేసినట్లు రెండు రోజుల క్రితం సచివాలయానికి జాబితా వచ్చింది. దీంతో ఇక పింఛన రాదని కొందరు చెబుతున్నారు. కన్ను లేదు.. నా సర్టిఫికెట్ ఎలా రద్దు చేస్తారు?

**– సి.అంజినమ్మ, అంధురాలు, సోదనపల్లి**

**కోర్టును అశ్రయిస్తా** నేను పుట్టుకతోనే పోలియో బాధితుడిని 20 ఏళ్ల క్రితం వైద్యులు పరీక్షించి, 76 శాతం వైకల్యం ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. అప్పటి నుంచి దివ్యాంగ పింఛన తీసుకుంటున్నా. ఇటీవల సదరం వెరిఫికేషన పేరుతో శింగనమల ఆస్పత్రికి వెళ్లా. వైద్యుడు పరీక్షలు చేశాడు. 50 శాతమే వైకల్యం ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. అదే క్యాంపులో వైద్యుడు డబ్బులు తీసుకుని ఇద్దరికి 45 పర్సంటేజీ ఉండగా.. 80 శాతంగా నమోదు చేశాడు. వైద్యుడిపై కోర్టుకెళ్తా.

**– చాకలి ముత్యాలప్ప, దివ్యాంగుడు, శింగనమల**

**అర్హులకు నాయ్యం చేస్తాం** దివ్యాంగ సర్టిఫికెట్ల రీ వెరిఫికేషనలో కొందరు వైద్యులు డబ్బు ఇవ్వలేదని అర్హుల దివ్యాంగ ధ్రువీకరణ పత్రాలు రద్దు చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి వారి సర్టిఫికెట్ రద్దు చేసినట్లు, పింఛన రద్దయినట్లు సమాచారం లేదు. అర్హుల సర్టిఫికెట్ ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు కాదు. మరోసారి రీ వెరిఫికేషన క్యాంపు నిర్వహించి, న్యాయం చేస్తాం.

# నిండు నిర్లక్ష్యం

కొత్తపేట గులాం మొహిద్దీన్ వీధి రోడ్డులో అభివృద్ధి పనులు జరుగుతున్న మ్యాన్‌హోల్‌లో పడి టీడీపీ 53వ డివిజన్ అధ్యక్షుడు, మెడికల్ వ్యాపారి తిరువాయిపాటి మధుసూదన్‌రావు (52) మృతిచెందారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. తిరుమల మెడికల్ ఏజెన్సీ పేరుతో మెడికల్ వ్యాపారం చేస్తున్నారు. 20 ఏళ్ల కిందట టీడీపీలో చేరి క్రియాశీలకంగా ఉంటున్నారు. దీంతో ఆయన్ను పార్టీ 53వ డివిజన్ కమిటీ సెక్రటరీగా నియమించారు. కాగా, 53వ డివిజన్ మాజీ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకుడు మరుపిళ్ల తిరుమలేశ్వరరావును నగరాల కార్పొరేషన్ చైర్మన్ పదవిలో నియమించారు. ఈ సందర్భంగా కొత్తపేట కోమల విలాస్ సెంటర్ దగ్గర రాత్రి 10.30 గంటల వరకు తిరమలేశ్వరరావుతో పాటు స్థానిక టీడీపీ నాయకులతో మధుసూదన్‌రావు ఆనందంగా గడిపారు. అనంతరం మోటార్ సైకిల్‌పై బయటకు వెళ్లారు. ఈ క్రమంలో భారీవర్షం కురవటంతో అర్ధరాత్రి ఒంటిగంటకు రోడ్డంతా వర్షపునీరు చేరింది. దీంతో రాయల్ హోటల్ దగ్గర బండిని పార్క్ చేసి, అక్కడి నుంచి నడుచుకుంటూ ఇంటికి బయల్దేరారు. గులాం మొహిద్దీన్ రోడ్డులో మూడు మ్యాన్‌హోల్స్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రోడ్డు మీద భారీగా వర్షపు నీరు నిలిచిపోవటంతో నడుచుకుంటూ వెళ్తున్న మధుసూదన్‌రావు మధ్యలో ఉన్న మ్యాన్‌హోల్ వద్ద మట్టిదిబ్బపై అడుగు వేశారు. ఆ మట్టి పెళ్లలు విరిగిపడటంతో పాటు ఆయన కూడా జారి మ్యాన్‌హోల్‌లో పడిపోయారు. స్థానికులు బయటకు తీసి పక్కనే ఉన్న ఇంటిమెట్లపై కూర్చోబెట్టారు. కొద్దిసేపటికి ఆయన మామూలు స్థితికి వచ్చారు. ఆసుపత్రికి తీసుకెళ్లడానికి స్థానికులు ప్రయత్నించగా, వద్దని ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి ఆరోగ్యం బాగాలేదని కుటుంబ సభ్యులకు చెప్పటంతో వారు గవర్నర్‌పేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మధుసూదన్‌రావు చనిపోయాడని నిర్ధారించారు. ఊపిరితిత్తుల్లోకి ఎక్కువగా మురుగు నీరు వెళ్లటంతో చనిపోయినట్లు వైద్యులు తెలిపారు.

**వర్షపునీటిలో పడి..** కొత్తపేట జెండాచెట్టు సమీపంలో వించిపేటకు చెందిన షేక్ ముర్తాజ్ (46) వన్‌టౌన్‌లోని ఓ బంగారం వర్క్‌షాపులో ఆభరణాలు, పాత ఐరన్ వ్యాపారం చేస్తున్నారు. మంగళవారం రాత్రి బైకుపై ఇంటి నుంచి బయటకు వెళ్లారు. వర్షం భారీగా కురవటంతో రోడ్లు జలమయమయ్యాయి. బైకును జెండాచెట్టు సమీపంలో పార్క్ చేయగా, ప్రమాదవశాత్తు వర్షపునీటిలో పడిపోయారు. బుధవారం తెల్లవారుజామున జెండాచెట్టు ఎదురుగా, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పక్కనే ఉన్న చెట్టు వద్ద మృతదేహం కనిపించింది. స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కొత్తపేట పోలీసులు మృతులు మధుసూదన్‌రావు, ముర్తాజ్ ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతదేహాలను విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**నేలకూలిన చెట్టును ఢీకొని..** వర్షం కారణంగా మంగళవారం రాత్రి ఆంధ్రా లయోల కళాశాల ప్ర?ధాన గేటు దగ్గర భారీచెట్టు నేలకొరిగింది. రాత్రి సమయంలో చెట్టు కూలడం, అదే సమయంలో వర్షం కురుస్తుండటంతో అటుగా బైకుపై వెళ్తున్న తుల్లూరి మహేశ్‌బాబు(36) చెట్టును ఢీకొట్టి అక్కడికక్కడే చనిపోయారు. ఇది గమనించిన వాహనచోదకులు పోలీసులకు సమాచారం అందించారు. మాచవరం సీఐ ప్రకాశ్ ఘటనా స్థలానికి చేరుకుని మృతుడు గుణదల హరిజనవాడకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. కుటుంబసభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి పంపించారు. మహేశ్‌కు భార్య స్వాతి, పాప, బాబు ఉన్నారు. యనమలకుదురు శివాలయం వద్ద ఎలక్ట్రికల్ షాప్ నడుపుతున్నారు. మరో ఐదు నిమిషాల్లో ఇంటికి చేరుకోవాల్సిన తన భర్త విగతజీవిలా మారడంతో భార్య స్వాతి హృదయవిదారకంగా విలపించారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 40 రోజుల్లో 1.20 కోట్ల ఇళ్లకు

కోసం పనిచేసే వారికీ ప్రాధాన్యం ఉండేలా చూడాలని సూచించారు. 15న స్త్రీశక్తి పథకం ప్రారంభిస్తే సూపర్ సిక్స్ హామీల్లో 90 శాతం అమలు చేసినట్లేనన్నారు. ఈ స్కీమును మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆగస్టు 18 నుంచి ఐదు రోజులపాటు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ నెల 25న అనంతపురంలో 'సూపర్ హిట్ సూపర్ సిక్స్' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఈ సందర్భంగా నిర?యించారు.

**100 మంది కార్యకర్తల ఇళ్లకేనా వెళ్లేది!** టీడీపీ కార్యకర్తల సంక్షేమంపైనా చంద్రబాబు సమీక్షించారు. కార్యకర్తలకు బీమా అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. 400 మంది కార్యకర్తలు ప్రమాదాల్లో చనిపోతే వారందరికీ బీమా వర్తింపజేశామని, సుమారు రూ.20 కోట్లు వారి కుటుంబాలకు అందించామని పల్లా తెలిపారు. అయితే ప్రజాప్రతినిధులు గానీ, పార్టీ నాయకులు గానీ 100 మంది కార్యకర్తల ఇళ్లకు మాత్రమే వెళ్లారని ఆయన చెప్పడంతో సీఎం సీరియస్ అయ్యారు. 'కార్యకర్తల విషయంలో ఇంత ఉదాశీనంగా వ్యవహరిస్తే ఎలా? ఇకపై అలాంటి వారిపై సీరియస్‌గా దృష్టి పెట్టండి' అని ఆదేశించారు.

**1.08 లక్షల మంది కార్యకర్తలు ప్రజల వద్దకు!** చంద్రబాబు సమీక్ష వివరాలను పల్లా విలేకరులకు తెలియజేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 40 రోజులపాటు ప్రతిరోజూ 1.08 లక్షల మంది పార్టీ కార్యకర్తలు జనం వద్దకు వెళ్లి.. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన మంచిని వివరించారని చెప్పారు. అలాగే పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారో కూడా తెలుసుకున్నారని.. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రశాంతంగా ఉంటున్నామని, గత ఐదేళ్లు రాక్షస పాలన సాగిందని అధిక శాతం మంది అభిప్రాయపడ్డారని తెలిపారు. 'గతంలో ఎమ్మెల్యేలు మాత్రమే నియోజకవర్గంలో తిరిగేవారు. ఈసారి పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లాయి. జూన్ 2 నుంచి ఆగస్టు 10 వరకు 40 రోజులపాటు నిర్వహించిన తొలి అడుగు కార్యక్రమంలో 13 నియోజకవర్గాలు మాత్రమే 30వేల ఇళ్లలోపు తిరిగిన జాబితాలో ఉన్నాయి. ఎందుకు తిరగలేకపోయారో ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జుల నుంచి వివరణ కోరతాం. మంత్రి లోకేశ్ సలహాతో ఈ కార్యక్రమానికి సాంకేతికతను జోడించడంతో తూతూ మంత్రంగా ముగించడానికి ఆస్కారం లేకుండా పోయింది. పార్టీ కొత్తగా ఏర్పాటు చేసుకున్న క్లస్టర్, యూనిట్, బూత్ విభాగాలు దీని విజయవంతానికి బాగా కృషిచేశాయి. వైసీపీ పాలనలో ఇబ్బందులు పడి, పార్టీ కోసం పోరాడిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని పార్టీ అధినేత ఆదేశించారు. ఆయన సూచనల మేరకు నామినేటెడ్ పదవుల్లో వారికే ప్రాధాన్యం ఇస్తున్నాం. కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం. దేశంలో ఏ పార్టీ చేపట్టని విధంగా వారికి ప్రమాద బీమా అమలు చేస్తున్నాం. ఏడాది కాలంలో 400 మంది కార్యకర్తలు ప్రమాదవశాత్తూ మృత్యువాత పడితే వారికి రూ.20 కోట్లు చెల్లించాం' అని తెలిపారు.

**నియోజకవర్గాల్లోనే ఫిర్యాదుల స్వీకరణ** ప్రతి నియోజకవర్గంలో శుక్ర, శనివారాల్లో స్థానిక ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పామని, ఇకపై దీనిపై పార్టీ అధిషా‘నం మరింత సీరియస్‌గా ఉంటుందని పల్లా తెలిపారు. ఆ రోజుల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించాలని ఎమ్మెల్యేలందరికీ స్పష్టంగా చెప్పాల్సిందిగా చంద్రబాబు ఆదేశించారని చెప్పారు. 10 నెలల కాలంలో కేంద్ర కార్యాలయానికి సుమారు 9 లక్షల ఫిర్యాదులు వస్తే వాటిలో 6 లక్షల వరకు రెవెన్యూ సంబంధిత సమస్యలేనన్నారు. వీటిలోనూ ఎక్కువ ఆస్తి తగాదాలేనని చెప్పారు.

**సీఎంకు చైర్మన్ల కృతజ్ఞతలు** కార్పొరేషన్లకు కొత్తగా నియమితులైన పలువురు చైర్మన్లు బుధవారం పార్టీ కార్యాలయానికి వచ్చి సీఎం ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వీరిలో సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాం ప్రసాద్ తదితరులు ఉన్నారు.

**అర్జీలు స్వీకరించిన బాబు, లోకేశ్** టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలివచ్చిన ప్రజల నుంచి చంద్రబాబు, లోకేశ్ ఫిర్యాదులు స్వీకరించారు. వారందరినీ ఆత్మీయంగా పలుకరించి.. సమస్యలను తెలుసుకుని అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని లోకేశ్ హామీ ఇచ్చారు.

# వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు వద్దు

రాష్ట్రంలో వ్యవసాయ పంప్ సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు డిస్కమ్‌లను ఆదేశించారు. ఏపీని గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంధన శాఖకు సూచించారు. బుధవారం ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో విద్యుత్ సరఫరా, విద్యుత్ ప్రాజెక్టులు, పెట్టుబడులు, వినియోగదారులపై విద్యుత్ చార్జీల భారం తగ్గింపు.. తదితర అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రస్తుతం పునరుత్పాదక విద్యుత్ వేగంగా విస్తరించి జనజీవనంలోకి వచ్చేసిందని, భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదేనని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన రంగంలో వేగంగా మారుతున్న పరిణామాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ఇంధన రంగంలో స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌ను ఆదేశించారు. పునరుద్పాదక ఇంధన ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే అంశంపై అధ్యయనం చేయాలన్నారు. వచ్చే రెండు, మూడేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం మరో 8.9 శాతం మేర పెరిగే వీలుందని అన్నారు. విద్యుత్ ఉత్పత్తి ధర యూనిట్‌కు రూ.5–6 వరకూ తగ్గేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీలో 65 గిగావాట్ల పవన విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసే వీలుందని సీఎం తెలిపారు. ఇంధనోత్పత్తిలో కృత్రిమ మేధ (ఏఐ) సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో ఖర్చు తగ్గించడం కీలకమని చెప్పారు. మరోవైపు వినియోగదారులపై విద్యుత్ చార్జీల భారం వేసేందుకు వీల్లేదని సీఎస్ విజయానంద్‌కు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏపీ ట్రాన్స్‌కో వేసిన ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌ను లీజుకివ్వడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందాలని చెప్పారు. ఈ మార్గం ద్వారా ఏటా దాదాపు రూ.7 వేల కోట్ల దాకా ఆదాయం వచ్చే వీలుందని సీఎం అంచనా వేశారు. సమీక్షలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ కీర్తి చేకూరి, జెన్కో, ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**బహిరంగ మార్కెట్లో విద్యుత్ కొనుగోళ్లు తగ్గించండి** రాష్ట్రంలో 9 శాతంగా ఉన్న విద్యుత్ పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గించాలని సీఎం ఆదేశించారు. బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోళ్లను తగ్గించాలన్నారు. వివిధ ప్రాంతాల్లో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను సాధ్యమైనంతవరకూ స్థానికంగానే వినియోగిస్తే ప్రవాహ నష్టాలు తగ్గుతాయని చెప్పారు. యూనిట్ కొనుగోలు వ్యయాన్ని రూ.4.89కు తగ్గించేలా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. మరోవైపు సెన్సర్లు, డ్రోన్లు ఇతర సాంకేతిక సహకారంతో ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను అధ్యయనం చేసి తదనుగుణంగా విద్యుత్ సరఫరాపై చర్యలు చేపట్టాలన్నారు. సెప్టెంబరు నుంచి వచ్చే ఏడాది మార్చి దాకా 12,700 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉంటుందని అంచనా వేశామని అధికారులు చెప్పగా.. డిమాండ్‌కు తగ్గట్టు ఉత్పత్తిని పెంచేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. సోలార్‌పై దృష్టి పెట్టాలి..: సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టును వేగవంతం చేయాలని డిస్కమ్‌లను సీఎం ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఇతర వర్గాలకూ సోలార్ రూఫ్‌టాప్ కింద ఎన్ని యూనిట్లు మంజూరు చేశారని ఆరా తీశారు. ఈ ప్రాజెక్టుపై ప్రతినెలా సమీక్షిస్తానని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ పదివేల ఇళ్లకు తగ్గకుండా సోలార్ రూఫ్ టాప్‌ను బిగించాలని ఆదేశించారు. వాట్సాప్ మన మిత్ర యాప్ ద్వారా డిస్కమ్‌లు సేవలందించాలని తెలిపారు. రాష్ట్రంలో లో వోల్టేజీ సమస్యను పరిష్కరించాలన్నారు.

# వర్షంతోనే వాయిదా పడిందా?

రాజకీయంగా ప్రజల్లో పట్టు కోల్పోలేదని నిరూపించుకోవాలని అధిషా‘నం భావిస్తోందనే ప్రచారం జరిగింది. లక్షకు మించి జనాన్ని సమీకరించిన సింహాగర్జన లాంటి భారీ సభలు నిర్వహించిన కరీంనగర్‌లో బీసీ సభ పేరిట ఐదు వేల మందికి మాత్రమే సరిపోయే గ్రౌండ్‌ను ఎంపిక చేయడం ఏమిటనే ప్రశ్నలు తలెత్తాయి. ఈ సదస్సు అంటే ఇష్టం ఉండే చేస్తున్నారా అనే కోణంలో కూడా ఉమ్మడి జిల్లా పరిధి బీఆర్ఎస్ శ్రేణులు, రాజకీయవర్గాలు చర్చించుకుంటున్నాయి.

**వాతావరణం పేరు చెప్పి రెండు సార్లు వాయిదా** బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ డ్రామాలు ఆడుతున్నదని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. బీసీలకు రిజర్వేషన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేయాలనే డిమాండ్‌తో ప్రజల్లోకి వెళ్లి వారి మద్దతు కూడగట్టాలని నిర?యించింది. అందుకు ఉమ్మడి జిల్లాల స్థాయిలో బీసీ రిజర్వేషన్లపై భారీ సభలు నిర్వహించాలని తలపెట్టింది. కరీంనగర్ నుంచి ఈ సభలకు శ్రీకారం చుట్టాలని నిర?యించి ఆగస్టు 8న ముహూర్తంగా ప్రకటించింది. ఈ సభ నిర్వహణ కోసం చింతకుంటలోని తెలంగాణ భవన్‌లో సమావేశం నిర్వహించి నేతలను, క్రియాశీల కార్యకర్తలను సమాయత్తం చేశారు. మాజీ మంత్రులు, బీసీ వర్గానికి చెందిన ముఖ్య నేతలు మధుసూదనాచారి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జిల్లాకు వచ్చి సభ నిర్వహించాల్సిన స్థలాలను పరిశీలించి వెళ్లారు. ఇది జరిగి రెండు రోజులు గడవక ముందే వారం రోజులపాటు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని సదస్సును వాయిదా వేసినట్లు ప్రకటించారు. ఈ ప్రకటన బీఆర్ఎస్ నాయకులకు, శ్రేణులను కంగుతినిపించింది.

**జన సమీకరణ బాధ్యత ఎవరిది?** ఐదు వేల మందికి మాత్రమే సరిపోయే గ్రౌండ్‌ను ఎంపిక చేయడం ఏమిటి, దీని ద్వారా అనుకున్న ప్రయోజనాలకు భిన్నమైన పరిస్థితి ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని పార్టీలోని కొందరు అభిప్రాయపడ్డారు. పెద్ద గ్రౌండ్‌లో సమావేశం నిర్వహిస్తే జన సమీకరణ చేయడం ఎలా, వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతుండడంతో ప్రజలు పెద్దగా హాజరుకాకపోవచ్చని, జనాన్ని సమీకరించడానికి బాధ్యత ఎవరు తీసుకోవాలి, అందుకు డబ్బులు ఎవరు పెట్టాలి అనే ప్రశ్నలు తలెత్తాయని తెలిసింది. ఈ అంశంమీద చర్చ జరిగి ఎటూ తేలకుండా పోయిందని, అందుకే బీసీ సభను వాయిదా వేశారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారం జరుగుతుండడం పార్టీపై తప్పుడు సంకేతం ఇస్తుందని, వెంటనే సభ నిర్వహించాలని 14వ తేదీని మళ్లీ ముహూర్తంగా నిర?యించారు. వాతావరణశాఖ 14 నుంచి ఐదు రోజులపాటు భారీ, అతిభారీ వర్షాలు ఉన్నాయని హెచ్చరించరించడంతో బీఆర్ఎస్ బీసీ సభను మళ్లీ వాయిదా వేశారు.

**రకరకాల ఊహాగానాలు** బీసీ సభ రెండుసార్లు వాయిదా పడడంతో రాజకీయ పక్షాలు, బీఆర్ఎస్ శ్రేణులు రకరకాల ఊహాగానాలు చేస్తూ చర్చించుకుంటున్నారు. బీసీ రిజర్వేన్లు అమలు చేయాలని కవిత డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో బీసీ గర్జనలు నిర్వహిస్తే ఆమెను అనుసరించినట్లు అవుతుందా అనే కోణంలో అధిషా‘నం ఆలోచిస్తున్నదని ప్రచారం జరుగుతున్నది. ఈ సదస్సుల నిర్వహణసన్నాహక సమావేశాల్లో బీసీ నేతలే పాల్గొనడం చర్చకు దారితీస్తున్నది. మొదట

ఈ సభకు పార్టీ అధినేత కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరవుతారని ప్రచారం జరిగింది. బీఆర్ఎస్ అధిషా‘నం కరీంనగర్ సభ నిర్వహణ బాధ్యతను మొత్తం మాజీ మంత్రి గంగుల కమలాకర్‌పై పెట్టింది. జన సమీకరణ, సభ ఏర్పాట్లకు అయ్యే ఖర్చులు మొత్తం ఆయనే భరించాలా లేక పార్టీ అధిష్టానవర్గం బాధ్యత తీసుకుంటుందా అనే విషయంలో స్పష్టత లేకపోవడం కూడా సమావేశం వాయిదాకు కారణమని జిల్లాలో చర్చించుకుంటున్నారు.

# ప్రధాని మోదీ ఓట్ల దొంగ

గాంధీకి ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు దేశ ప్రజలంతా మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. బుధవారం విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. బీజేపీ మూడు దశాబ్దాలుగా మారుమూల ప్రాంతాల్లోని లోక్‌సభ నియోజకవర్గాలను ఎంపిక చేసుకుని దొంగ ఓట్లను పెంచుకుంటూ పోతోందని ఆరోపించారు. అలా దేశవ్యాప్తంగా 70వరకు లోక్‌సభ స్థానాలను చేజిక్కించుకుందని పేర్కొన్నారు. ఈ ఓట్ల చోరీలో ఏబీవీపీ, స్వదేశీ జాగరణ్ మంచ్, ఆర్ఎసఎస్, సంఘ్ పరివార్ భాగస్వామ్యం అవుతున్నాయని వ్యాఖ్యానించారు. ఆర్ఎసఎస్, బీజేపీ రాసిచ్చిన స్క్రిప్టునే ఎన్నికల సంఘం చదువుతోందని విమర్శించారు. బీజేపీ ప్రముఖ్ రాసిచ్చిన స్క్రిప్ట్‌నే ఇటీవల ఏపీ మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి చదివారని.. ఆయన లీడర్ కాదని రీడర్ అని ఎద్దేవా చేశారు.

**ఎన్నికల సంఘం సమాధానం చెప్పడం లేదేం?** ఓట్ల చోరీపై రాహుల్‌గాంధీ ఆధారాలతో సహా లేవనెత్తిన సందేహాలపై కేంద్ర ఎన్నికల సంఘం నేరుగా ఎందుకు స్పందించడం లేదని జగ్గారెడ్డి నిలదీశారు. ప్రధాని మోదీ, ఆర్ఎసఎస్ గొంతునే ఈసీ వినిపిస్తోందని ఆరోపించారు. ప్రధాని కావాలన్న కాంక్షతో రాహుల్ పోరాటం చేయడం లేదని, దేశ ప్రయోజనాల కోసమే చేస్తున్నారని చెప్పారు. అసలు నెహ్రూ నుంచి రాజీవ్‌గాంధీ దాకా ప్రధాని పదవి వారి ఇంట్లోనే పుట్టిందని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. దొంగ ఓట్ల వ్యవహారాన్ని రాహుల్ సాక్ష్యాధారాలతో బయటపెట్టారని, కాంగ్రెస్ పార్టీకి దమ్ముందని చెప్పేందుకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, వైఎస్ జగన్‌లలో ఎవరు అధికారంలోకి వచ్చినా అది బీజేపీ ఖాతాలోకే వెళ్తుందని పేర్కొన్నారు. ప్రధాని మోదీకి చంద్రబాబు, జగన్ దత్తపుత్రులని.. బయటికి ఎంత కొట్టుకున్నా చివరికి మోదీ వద్దకు వెళ్లి ఉపశమనం పొందుతారని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెంచుకుని ప్రత్యామ్నాయశక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ 'ఓట్ల చోరీ' ఆరోపణలను తిప్పికొట్టిన మంత్రి నారా లోకేశ్

నేను దేని గురించి మాట్లాడుతున్నానో మీకు బాగా తెలుసు" అంటూ లోకేశ్ పరోక్షంగా మద్యం స్కామ్‌లను ఉద్దేశిస్తూ ఎద్దేవా చేశారు.

ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్ర ప్రగతికి కట్టుబడి ఉందని ఆయన పునరుదాటించారు. "మా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను మళ్లీ దేశంలోనే నంబర్ 1 స్థానంలో నిలబెడతాం" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా, నిరాధార ఆరోపణలు చేయడం తగదని ఆయన జగన్‌కు హితవు పలికారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవం: రేపు జాతినుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. ఈ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం (ఆగస్టు 14) జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు. సాయంత్రం 7 గంటలకు ఈ ప్రసంగాన్ని ఆకాశవాణి, దూరదర్శన్ జాతీయ నెట్‌వర్క్‌లలో ప్రసారం చేయనున్నట్టు ప్రభుత్వ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. మొదట హిందీలో, ఆ తర్వాత ఆంగ్లంలో ఈ ప్రసంగం ఉంటుంది. అనంతరం దూరదర్శన్ ప్రాంతీయ ఛానెళ్లలో స్థానిక భాషల్లో ప్రసారం చేస్తారు. ఆకాశవాణి తమ ప్రాంతీయ నెట్‌వర్క్‌లపై రాత్రి 9:30 గంటలకు అనువాద ప్రసంగాలను ప్రసారం చేస్తుంది. శుక్రవారం (ఆగస్టు 15) ఉదయం, ప్రధాని నరేంద్ర మోదీ చారిత్రాత్మక ఎర్రకోట బురుజుల నుంచి సంప్రదాయబద్ధంగా జాతినుద్దేశించి ప్రసంగిస్తారు. 1947లో బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం పొందిన చారిత్రక ఘట్టానికి గుర్తుగా ఏటా ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా జెండా వందనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇండియా గేట్, మండి హౌస్, మథురా రోడ్ వంటి కీలక ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. పార్కింగ్ లేబుల్స్ లేని వాహనాలు ఈ మార్గాలకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు, వేడుకల్లో పాల్గొనే ప్రజలు, అతిథుల సౌలభ్యం కోసం ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్సీ) ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆగస్టు 15న అన్ని లైన్లలో ఉదయం 4 గంటల నుంచే మెట్రో సేవలు ప్రారంభమవుతాయని డీఎంఆర్సీ వెల్లడించింది. ఉదయం 4 గంటల నుంచి 6 గంటల వరకు ప్రతి 30 నిమిషాలకు ఒక రైలు నడుస్తుందని, ఆ తర్వాత యథావిధిగా సాధారణ షెడ్యూల్ కొనసాగుతుందని తెలిపింది. వేడుకల్లో భాగంగా ప్రజల్లో దేశభక్తిని నింపేందుకు ఢిల్లీలోని పలు ప్రముఖ ప్రదేశాల్లో సాయుధ దళాలు, కేంద్ర సాయుధ పోలీస్ దళాలు (సీఏపీఎఫ్), రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్), నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) బ్యాండ్లతో ప్రత్యక్ష ప్రదర్శనలు

# ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఆకెపోగు ప్రభాకర్

## అవకాశం కల్పించిన తెదేపా అధిష్టానం.

ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 13 తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అకేపోగు ప్రభాకర్ ను తెలుగుదేశం పార్టీ అధిష్టానం రాష్ట్రస్థాయి పదవికి ఎంపిక చేసింది. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పలు నామినేటెడ్ పోస్టులలో తెలుగుదేశం పార్టీ విదేయనిగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం కృషిచేసి గతంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఆశించిన సీనియర్ నాయకులు ఆకెపోగు ప్రభాకర్ సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం పార్టీ తరపున ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ క్యాస్ట్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా ప్రకటించింది. సుదీర్ఘ రాజకీయ అనుభవంతో పాటు పార్టీకి విధేయుడినిగా ఉన్నటువంటి ఆకెపోగు ప్రభాకర్ ను ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ క్యాష్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎంపిక చేయడంతో మిత్రులు సన్నితులు శ్రేయోభిలాషులు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రభాకర్కు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గందాలం విజయ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ క్యాస్ట్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్గా ఎంపికైన ఆకె పోగు ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలియజేసి నామినేటెడ్ పదవికి ఎంపిక చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.



## నేడు ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 13: సాగు నీటి వినియోగదారుల సంఘాలకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి వీడియో కానారేన్స్ కార్యక్రమం బండి ఆత్మకూరు మండల ప్రధాన కార్యాలయంలో జరుగుతుందని తాసిల్దార్ పద్మావతమ్మ తెలిపారు. నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులు ఉపాధ్యక్షులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. నీటిపారుదల శాఖ సిబ్బంది తాసిల్దారు ఎంపీడీవోలు నీటిపార్ధ శాఖ అధికారులు పాల్గొంటారని గురువారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నీటి వినియోగదారుల సంఘాలకు సంబంధించి ముఖ్యమంత్రి వీడియో కానారేన్స్ జ రుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని గుర్తించి సాగునీటి సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు అందరూ వీడియో కానారేన్స్ లో పాల్గొనాలని తహసిల్దార్ విజ్ఞప్తి చేశారు

## ఆకాశం వర్షాలు కురిపిస్తే ఎమ్మెల్యే జోకులు కురిపిస్తున్నారు

### నేనొక్కడినే ఏమి చేయలేను అనడం ఆదోని ప్రజలను అవమానించడం అవుతుంది.



ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 13 ఆకాశం వర్షాలు కురిపిస్తుంటే ఆదోని ఎమ్మెల్యే జోకులు కురిపిస్తున్నారు. తనకు అనుకూలమైన అధికారులను అన్ని శాఖల్లో తెచ్చి జొప్పించి ఇప్పుడు తను వారితో పని చేయించే సమయం లేక, ఆదోనిని వదిలేసి ఊర్లు తిరుగుతూ ఇప్పుడు నేను ఒక్కడినే ఏమి చేయలేను అని పలకటం తాను ఎమ్మెల్యేగా ఉన్న ఆదోని ప్రజలను అవమానించచడమే. అధికారులతో పని చేయించాలంటే ముందు ఎమ్మెల్యే ఆదోనిలో ఉండాలి కదా ఆయన స్థానికంగా లేకుండా వ్యాపార నిమిత్తము హైదరాబాద్ ఇతర నగరాలు తిరుగుతూ ఆదోనిని గాలికి వదిలేసి ఇప్పుడు తాను ఒక్కడినే ఏమి చేయలేను అనడం హాస్యాస్పదంగా ఉంది.కాబట్టి ఎమ్మెల్యే ఇప్పటికైనా చేసిన తప్పులు సరిదిద్దుకోవడానికి ఆదోనిలో ఇల్లు కట్టుకొని ఉండండి, ఆదోని ప్రజలకు ఇరవై నాలుగు గంటలూ అందుబాటులో ఉండండి. అదేవిధంగా రాబోయే రోజుల్లో ఈ సమస్యలు రాకుండా అధికారులందరినీ పనిచేసే విధంగా పురమాయించండి.ఇదే ఒక ఆదోని వాసిగా నేను మీకు ఇచ్చే సలహా. మీరు ఒక్కరే ఏమి చేయలేరు, ఖచ్చితంగా అధికారులతో పని చేయించాలి. అదే కదా ఎమ్మెల్యే బాధ్యతగా పని చేయించకుండా కేవలం నేనొక్కడినే ఏం చేయగలనంటు సెంటిమెంటు పండించటానికి అవకాశం లేదు ఎంఎల్ఏ పార్ధసారథి. ఖచ్చితంగా మీరు పని చేయండి, చేయించండి. అప్పుడే ఆదోనిలో మార్పు రాగలదు. లేకపోతే మీకు ఓటు వేసి ప్రజలు ఎందుకయినా గెలిపించామా అని బాధపడే రోజులు ఇప్పటికీ మొదలయ్యాయి. రాబోయే రోజులలో అసంతృప్తి మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఆదోని ప్రజల కష్టాలు పట్టించుకోండి.

## సమాచార హక్కు చట్టంపై రైతులకుఅవగాహన



దొర్నిపాడు ఆగస్టు 13 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని కొండాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘం నందు బుధవారం సీ,ఈ,వో సైఫుల్ల బేగ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ ఆదేశాల మేరకురైతులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సీఈవోసైఫుల్ల బేగ్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము 2005 వ సంవత్సరంలో తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఆయన అన్నారు, రైతులకు సొసైటీ ద్వారా ఏమేమి లబ్ధి చేకూరుతుంది,సొసైటీ యందుజరిగే కార్యక్రమం వివరాలను రైతులకు తెలియజేయడమన్నారు, రైతులకు అందించే ఎరువులు, యంత్రాలు రుణాలు, రాయతీల వంటి వివరాలను తెలుసుకొనేందుకు వారు అడిగిన సమాచారాన్ని అందించడం జరుగుతుందన్నారు రైతులకుప్రభుత్వం సహకార సంఘం ద్వారా అందించే ప్రతి పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ,ఈ కార్యక్రమంలో సిబ్బంది ఆనంద రెడ్డి జమాల్, రైతులు నాగలింగేశ్వర్ రెడ్డి నీటి సంఘం అధ్యక్షుడు, పి, శివశంకర్ రెడ్డి నీటి సంఘం డైరెక్టర్ కృషా?రెడ్డి ,హనుమంతరావు ,సాయి రామకృష? ,ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఏపీ ఎన్నికలపై జగన్ వ్యాఖ్యలు.. తీవ్రంగా స్పందించిన తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ

ఆంధ్రప్రదేశ్ ఎన్నికలపై రాహుల్ గాంధీ మాట్లాడలేదంటూ ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలపై జగన్ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి వల్లే రాహుల్ మాట్లాడలేదని ఆరోపించడం సముచితం కాదన్నారు. ఎన్నికల్లో ఓడిపోయినా జగన్ ఆలోచనా విధానం మారలేదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏమైనా తప్పులు జరిగినట్లు భావిస్తే ఎన్నికల కమిషన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని విమర్శించవచ్చని, కానీ రాహుల్ గాంధీని తప్పుపట్టడమేమిటని ఆయన ప్రశ్నించారు. విజయవాడలో ధర్నాలో రాహుల్ గాంధీతో కలిసి జగన్ పాల్గొనాలని సూచించారు

బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్... రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డికి సాన్నిహిత్యం ఉండటం వల్ల ఆయన ఆంధ్రప్రదేశ్ ఎన్నికల గురించి మాట్లాడలేదని జగన్ ఆరోపించారు.

## ఏ టిఫిన్ తిన్న 20 రూపాయలు మాత్రమే

### మణికంఠ టిఫిన్ అండ్ ఆర్గానిక్ అల్లం చాయ్ సెంటరును ప్రారంభించిన వెల్లాల లలితమ్మ.



ఆదోని పట్టణములోని ఎంఎం కాలనీ ఎదురుగా మణికంఠ టిఫిన్ అండ్ ఆర్గానిక్ అల్లం చాయ్ సెంటరును మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ ఆదోని పట్టణములో ఈరోజు ప్రజలకు అందుబాటు ధరలలో ఏ రకమైన టిఫిన్ తిన్నా కూడా కేవలం 20 రూపాయలు మాత్రమే తీసుకుంటారని అలాగే ఆర్గానిక్ అల్లం చాయ్, ఆర్గానిక్ బెల్లం చాయ్, గ్రీన్ టీ, మొదలైన ఆరోగ్యానికి మంచి చేసే ఆర్గానిక్ టీలు అందుబాటులోకి తీసుకువఛ్చే షాప్ యజమానులు అంపాల వెంకటేశులు, బాజీ, మనోజ్ కుమార్ లకు అభినందనలు తెలియచేస్తున్నానని అలాగే ఆదోని ప్రజలందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని లలితమ్మ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ, మరియు దేవేంద్రప్ప,కొండయ్య, మారెప్ప,తిక్కస్వామి, మనోజ్ కుమార్ మొదలైన వారు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణులకు రాష్ట్ర స్థాయిలో అరుదైన గౌరవం...

- రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ వెలోర్ డెవలప్మెంట్ చైర్మన్ గా శ్రీమతి కమ్మరి పార్వతమ్మ...
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక కృతజ్ఞతలు...
- పెద్దకడుబూరు మండలం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నరసింహా ఆచారి హర్షం వ్యక్తం...





( పల్లె వెలుగు న్యూస్) ప్రతినిధి / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 13 :- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన విశ్వబ్రాహ్మణ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ. శ్రీమతి విశ్వబ్రాహ్మణ కమ్మరి పార్వతమ్మ ది నందికొట్కూరు తాలూకా, కొణిదెల గ్రామము. వీరి కుటుంబము వ్యాపార రీత్యా 18 సంవత్సరాల నుండి కర్నూలు టౌన్ నందు ఆమె కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. 2009లో ఎన్నికలకు ముందు టిడిపి పార్టీలో చేరి క్రియాశీలకంగా పార్టీకి ఎన్నో సేవలు అందించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా మహిళ అధ్యక్షురాలిగా నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలిగా ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. ఆమె సేవలను గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమెను రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ వెలోరే డెవలప్మెంట్ చైర్మన్ పీఠంపై కూర్చోబెట్టడం విశ్వబ్రాహ్మణులు అందరు ఎంతో గర్వించ దగ్గ విషయమని కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడుబూరు మండలం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నరసింహా ఆచారి హర్షం వ్యక్తపరిచారు. బుధవారం ఆయన పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో శ్రీమతి విశ్వబ్రాహ్మణ కమ్మరి పార్వతమ్మ ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించి రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణులకు సేవలు చేసే భాగ్యాన్ని ఆ భగవంతుడు ఆమెకు కల్పించాలని కోరుకుంటూ కృతజ్ఞతాభివందనములు తెలిపారు...

## ఐ ఈ సి క్యాంపియన్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్ఐవి, ఎయిడ్స్ ,సుఖ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. గోస్పాడు మండలం దీబాగుంట్ల గ్రామంలో ఏపీ సాక్స్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆద్వర్యంలో సీత రామ రాజు సహకారంతో ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో హెచ్ఐవి/ఎయిడ్స్ , సుఖ వ్యాధుల పట్ల మరియు డ్రగ్ డి- ఆడిక్షన్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శీలం ఆంజనేయులు, లింక్ క్లస్టర్ వర్కర్ శకుంతల బాయి మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధి పట్ల యువత కు హెచ్.ఐ.వి పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల హెచ్.ఐ.వి కి గురికాకుండా చూసుకోవచ్చని, చికిత్స కన్నా నివారణ మంచిదని తెలిపారు. హెచ్.ఐ.వి కేవలం అసురక్షిత లైంగిక సంబంధాలు , హెచ్.ఐ.వి ఉన్న గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకు, హెచ్ఐవితో కలుషితమైన సూదులు సిరంజీలు, పరీక్షింపబడని రక్తము ద్వారా మాత్రమే సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్.ఐ.వి పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని అలాగే పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అదేవిదంగా, హెచ్.ఐ.వి. ఉంది అని నిర్ధారణ అయితే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏ ఆర్ టి కేంద్రాలు, లింక్ ఏ ఆర్ టి కేంద్రాల ద్వారా ఉచితంగా ఏ ఆర్ టి మందులు అందుబాటులో ఉన్నాయని, మందులు వాడుతూ, వైద్యుల సలహాలు పాటించినట్లయితే ఎటువంటి ఆరోగ్య పరమైన ఇబ్బందులు లేకుండా జీవితం కొనసాగించవచ్చు అని తెలియచేసారు. హెచ్.ఐ.వి. ఉందనే కారణంతో వివక్ష చూపకూడదు అని, అది హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ చట్టం – 2017 ప్రకారం శిక్షార్హమైన నేరమని తెలియచేసారు. హెచ్.ఐ.వి. పట్ల ఎటువంటి సందేహాలు/ అనుమానాలు ఉన్నా జాతీయ హెల్ప్ లైన్ 1097 కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని తెలియచేసారు. కండోమ్ బాక్సు ఇబ్బందులు గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం ఉమ్మడి కర్నూల్ జిల్లాలో గ్రామాల్లో అవగహన సదస్సులు మరియు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యముగా యువత, మహిళలు, పొదుపు సంఘాలు, కార్మికులు , గ్రామ ప్రజలను భాగస్వాములు చెయ్యాలి అని చేప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాపాడు, నవీన్, నాగరాజు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## పేదల పక్షపాతి కామ్రేడ్ యూసఫ్ కి విప్లవ జోహార్లు.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన కామ్రేడ్ యూసఫ్ సిపిఎం పార్టీకి గ్రామ శాఖ కార్యదర్శిగా చురుకుగా పనిచేస్తూ నిన్నటి దినం అనారోగ్య కారణంగామరణించాడు. కానాల లో గల ఆయన స్వగృహంలో ఈ సభ భౌతిక కాయానికి సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ పూలమాల వేసి, సిపిఎం ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. సిపిఎం మండల నాయకులు బాల వెంకట్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్, సిపిఎం కానాల గ్రామ నాయకులు వలి, దస్తగిరి తో పాటు పార్టీసభ్యులు నివాళులర్పించి సంతాపం వ్యక్తం ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాల నుండి సిపిఎం పార్టీకి ఆకర్షతుడై డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకుడిగా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులుగా, పార్టీ శాఖ కార్యదర్శి కానాల గ్రామంలోని పేదల ఇళ్ల స్థలాల సమస్య పైన, గ్రామంలోని మౌలిక సదుపాయాల సమస్యలపై, రైతులందరికీ యూరియా ఇవ్వాలని, పండించిన పంటలు గిట్టుబాటు ధర ఇవ్వాలని, నేషనల్ హైవే భూసేకరణలో పేద రైతులు భూములు కోల్పోకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేసి, పేదల భూమి నిలబెట్టడంలో జరిగిన ఆందోళనలో పాల్గొన్నారు. నిత్యం పేద ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసిన కామ్రేడ్ యూసఫ్‌గారికిజోహార్లు అంటూ,ఆయనకుటుంబానికి సిపిఎంపార్టీ ప్రగాఢసంతాపంవ్యక్తం చేశారు.

## విరక్తితో కుందూ నదిలో దూకి వ్యక్తి ఆత్మహత్య



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 13: జీవితంపై విరక్తి చెంది కుందూ నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఓ వ్యక్తి సంఘటన మండల కేంద్రమైన బండి ఆత్మకూరులో బుధవారం మధ్యాహ్నం జరిగింది. లింగాపురం గ్రామానికి చెందిన రమణారెడ్డి అనే వ్యక్తి చాలా సంవత్సరాలుగా బండి ఆత్మకూరులో నివాసం ఉంటున్నాడు. నంద్యాలలో ఓ హొటల్లో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే రమణారెడ్డి తాగుడుకు బానిస అయ్యాడు. ఇందుకు కుటుంబ తగాదాలు కూడా ఓ కారణమని తెలుస్తోంది. ఐదు ఆరు సంవత్సరాల క్రితం భార్యా పిల్లలు గడివేముల మండలం గనిలో కాపురం ఉంటున్నారు. కొద్దికాలం క్రితమే రమణారెడ్డికి రెండు కాళ్లు సచ్చుబడిపోయాయి. ప్రభుత్వం మంజూరు చేసే పింఛనుతో కాలం వెలదీస్తూ ఉన్నాడు. కొద్దికాలం క్రితమే ప్రభుత్వం వారు మూడు కాళ్ల రిక్షాను మంజూరు చేశారు. బండి ఆత్మకూరు బస్టాండ్ లోనే కడుపునింపుకుంటూ బతుకుతెరువును కొనసాగిస్తున్నాడు. కొద్దికాలం నుండి అనారోగ్య పరిస్థితులు వెంటాడడంతో రమణారెడ్డి ఆత్మహత్య చేసుకోవాలని నిశ్చయించుకున్నాడు. బుధవారం మధ్యాహ్నం రిక్షా తో సహా బండి ఆత్మకూరుకుందు నదిపై నుండి దూకేశాడు. అప్పటికే రమణారెడ్డి నదిలో కొట్టుకొని పోతుండగా స్థానికులు గుర్తించినప్పటికీ ఏమి చేయలేని పరిస్థితిలో ఉండిపోయారు. ఈ విషయం తాసిల్దార్ పద్మావతమ్మకు సమాచారం అందడంతో హుటా హుటిన ఆమె కాకునూరు వంతెన వద్దకు చేరుకున్నారు. తర్వాత బండి ఆత్మకూరు పోలీసులు కూడా అక్కడికి చేరుకున్నారు. తాసిల్దార్ నంద్యాల రెవిన్యూ సిబ్బందికి సమాచారం అందించి రమణారెడ్డి గల్లంతు విషయాన్ని గుర్తించాలని సూచించారు.

## పార్వతీపురం కాలనీలో ట్రాపిక్ కు అంతరాయం..

మహానంది, పల్లె వెలుగు మహానందిలోని పార్వతిపురం కాలనీలో రోడ్ల వెంట వాహనాలు ఎక్కడికి అక్కడే నిలిపివేయడంతో ట్రాపిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బుధవారం ప్రైవేట్ లాడ్జిలల్లో అద్దెకు దిగేవారు పార్కింగ్ స్థలం లేకపోవడంతో వాహనాలను ఆర్చి వద్ద నిలిపివేశారు. దీంతో రాకపోకలు సాగించే ప్రయాణికులు, భక్తులు ఇబ్బందులు పడ్డారు. ప్రతినిత్యం ఇదే పరిస్థితి ఉంటుందని స్థానికులు తెలిపారు. అదే సమయంలో అటుకు వెళ్తున్న 108 వాహనం సుమారు అర్ధగంటపైగా అక్కడే నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతినిత్యం ఈ రహదారిలో స్వామి అమ్మవార్ల దైవదర్శనానికి వేల సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తుంటారని, అధికారులు స్పందించి ఇలాంటి సమస్యలు పునరావతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



# వ్యవసాయ రంగాన్ని కార్పొరేటర్లకు తాకట్టు పెట్టవద్దు

## రైతు కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు నాయకుల డిమాండు



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు..** వ్యవసాయంగాన్ని కార్పొరేటర్లకు తాకట్టు పెట్టవద్దని రైతుకార్మిక సంఘాలు ప్రజా సంఘాలు బుధవారం ఏరియా హాస్పిటల్ నందు నిరసన కార్యక్రమాలు చేపట్టారు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు మాట్లాడుతూ తక్షణమే వ్యవసాయ రంగం నుండి స్వదేశీ విదేశీ కార్పొరేటర్లు వైదొలగాలని అమెరికా బ్రిటన్ దేశాలకు వాణిజ్య ఒప్పందాలు భారత రైతాంగానికి నష్టమయ్య రీతిలో ఉన్నాయని వీటిని తక్షణమే రద్దు చేసుకోవాలని సామ్రాజ్య వాద దేశాలకు లొంగిపోవద్దని స్వేఛా వాణిజ్య ఒప్పందాలు రద్దు అయ్యే వరకు పోరాడుతామని కేంద్ర బిజెపి ప్రభుత్వం ను హెచ్చరించారు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు అమెరికా ఎగుమతులు దిగుమతులు షరతులను అంగీకరించడం సరైనది కాదన్నారు ఇప్పటికే దేశంలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని వ్యవసాయం గిట్టుబాటు కాక చిన్న సన్నకారు మధ్యతరగతి రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు అప్పులపాలవుతున్నారని తక్షణమే వీరి అప్పులు పూర్తిగా మాఫీ చేయాలన్నారు వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు చట్టం చేయాలని డిమాండ్ చేశారు స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని యూరియాడిఏపి తదితర ఎరువులను తక్షణమే సరఫరా చేయాలని పీఎం కిసాన్ సమన్ నిధి రైతులందరికీ వర్తింప చేయాలని కోరారు కార్పొరేట్ మోడీ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు లేబర్ కోళ్లు రద్దయ్య వరకు రైతులు కార్మికులు ప్రజాసంఘాలు కలిసికట్టుగా ఉద్యమించాలని కోరారు కార్పొరేటర్ పక్క కాకుండా రైతుల పక్క నిలవాలని కోరారు లేకపోతే రైతులే తగిన బుద్ధి మోడీ ప్రభుత్వానికి చెప్తారని అన్నారు సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు గారు సిఐటి యుఆదోని పట్టణ కార్యదర్శి గోపాల్ గారు అధ్యక్షులు తిప్పన గారు సిఐటి యుజిల్లా కమిటీ సభ్యులు లక్ష్మణ్ గారు రైతు సంఘం జిల్లా నాయకులు రంగస్వామి భాష ఉచ్చరప్ప మండల నాయకుల హనుమంత రెడ్డి ఏలియా తిక్కన్న కౌలు రైతు సంఘం నాయకులు దస్తగిరి భాషా సేటు పట్టణ నాయకులు వెంకటేశులు గారు డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు గారు తదితరులు పాల్గొన్నారు స్వేఛావాణిజ్య ఒప్పందం పేరుతో భారత వ్యవసాయ రంగాన్ని బ్రిటన్ అమెరికా దేశాలకు తాకట్టు పెట్టొద్దని సామ్రాజ్యవాద దేశాల ప్రయోజనాలకుభారత రైతాంగాన్ని బలిపెట్టొద్దని కోరుతూఈ దినం దేశవ్యాప్త సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ఆదోనిలో ఏరియా హాస్పిటల్ వద్ద రైతు కార్మిక సంఘాలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం అయింది ఈ సందరరేగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు మాట్లాడుతూ తక్షణమే వ్యవసాయ రంగం నుండి స్వదేశీ విదేశీ కార్పొరేటర్లు వైదొలగాలని అమెరికా బ్రిటన్ దేశాలకు వాణిజ్య ఒప్పందాలు భారత రైతాంగానికి నష్టమయ్య రీతిలో ఉన్నాయని వీటిని తక్షణమే రద్దు చేసుకోవాలని సామ్రాజ్య వాద దేశాలకు లొంగిపోవద్దని స్వేఛావాణిజ్య ఒప్పందాలు రద్దు అయ్యే వరకు పోరాడుతామని కేంద్ర బిజెపి ప్రభుత్వం ను హెచ్చరించారు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు అమెరికా ఎగుమతులు దిగుమతులు షరతులను అంగీకరించడం సరైనది కాదన్నారు ఇప్పటికే దేశంలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని వ్యవసాయం గిట్టుబాటు కాక చిన్న సన్నకారు మధ్యతరగతి రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు అప్పులపాలవుతున్నారని తక్షణమే వీరి అప్పులు పూర్తిగా మాఫీ చేయాలన్నారు వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు చట్టం చేయాలని డిమాండ్ చేశారు స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని యూరియాడిఏపి తదితర ఎరువులను తక్షణమే సరఫరా చేయాలని పీఎం కిసాన్ సమన్ నిధి రైతులందరికీ వర్తింప చేయాలని కోరారు క్విట్ ఇండియా ఉద్యమం సూర్తీతో రైతాంగం క్విట్ కార్పొరేట్ నినాదంతో ఉద్యమించాలన్నారు కార్పొరేట్ మోడీ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు లేబర్ కోళ్లు రద్దయ్య వరకు రైతులు కార్మికులు ప్రజాసంఘాలు కలిసికట్టుగా ఉద్యమించాలని కోరారు పెద్ద ఎత్తున వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి అవుతేమన రైతాంగం మరింత నష్టపోయే అవకాశం ఉందని అందువల్ల వీటిపై అధిక అధిక సుంకం విధించాలని మన వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతులు ప్రోత్సహించాలని కోరారు కార్పొరేటర్ పక్క కాకుండా రైతుల పక్క నిలవాలని కోరారు లేకపోతే రైతులే తగిన బుద్ధి మోడీ ప్రభుత్వానికి చెప్తారని అన్నారు సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు గారు సిఐటి యుఆదోని పట్టణ కార్యదర్శి గోపాల్ గారు అధ్యక్షులు తిప్పన గారు సిఐటి యుజిల్లా కమిటీ సభ్యులు లక్ష్మణ్ గారు రైతు సంఘం జిల్లా నాయకులు

రంగస్వామి భాష ఉచ్చరప్ప మండల నాయకుల హనుమంత రెడ్డి ఏలియా తిక్కన్న కౌలు రైతు సంఘం నాయకులు దస్తగిరి భాషా సేటు పట్టణ నాయకులు వెంకటేశులు గారు డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు గారు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు కొత్త ఆలోచనలతో, సాంకేతిక నైపుణ్యాలతో ముందుకు సాగాలి



**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 13 .పల్లె వెలుగు** శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజ్ (ఆటోనమస్) లోని ఎలక్ట్రికల్ %ు% ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం, ఐఈఈఈ పవర్ ఎలక్ట్రానిక్ సొసైటీ ఆధ్వర్యంలో తెచ్ స్పార్క్ 2 కే 25 %--% క్విజ్ పోటీని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులు కొత్త ఆలోచనలతో, సాంకేతిక నైపుణ్యాలతో ముందుకు సాగాలని ప్రేరణనిచ్చారు. ఈఈఈ విభాగాధిపతి కోఆర్డినేటర్ డా. ఎం.యు. వీరేష్ విద్యార్థులను ప్రోత్సహించారు. పోటీ మూడు రౌండ్లుగా జరిగింది:మొదటి రౌండ్ %--% సాధారణ %ు% సాంకేతిక ప్రశ్నలు. రెండవ రౌండ్ %--% లాజికల్ %ు% ప్రాక్టికల్ ప్రశ్నలు. మూడవ రౌండ్ %--% రాపిడ్ ఫైర్ %ు% ఇన్నోవేషన్ ప్రశ్నలు. ఫైనల్ రౌండ్‌లో ప్రతిభ కనబరిచిన జట్లను ప్రైజ్ మనీ మరియు సర్టిఫికెట్లతో సత్కరించారు. అన్ని రౌండ్లలోనూ విద్యార్థుల ఉత్సాహం మరియు పోటీ స్ఫూర్తి ఆకట్టు కుంది. కార్యక్రమం విజయవంతం కావడానికి విద్యార్థులు షేక్ వసీం, షేక్ లలూ బాషా, సాయి సుధ, రఫీ, చక్రధర్ మరియు ఇతర ఐఈఈఈ విద్యార్థి వాలంటీర్స్ కీలక పాత్ర పోషించారు.




## బుధవారము నంద్యాల జిల్లా సాయిబాబా నగర్ బీసీ కళాశాల వసతి గృహంలో బీసీ వెనుకబడిన సంక్షేమ వసతిగృహ అధికారుల సంఘం నూతన కార్యవర్గ సమావేశం



**నంద్యాల ప్రతినిధి:: ఆగస్టు 13 (పల్లె వెలుగు)** నంద్యాల నూతన జిల్లా అధ్యక్షుడిగా శ్రీ డి. మునిరాజు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న బీసీ వెనుకబడిన సంక్షేమ వసతి గృహ సంక్షేమ సంఘం వసతి గృహ హాస్టల్ వార్డెన్లులిఉమ్మడి జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల జనరల్ సెక్రెటరీ బి.శ్రీనివాసులు మరియు నంద్యాల జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం ట్రెజరర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సందరరేగా బీసీ సంక్షేమ వసతిగృహ అధికారుల సంఘానికి నంద్యాల జిల్లా అధ్యక్షునిగా డి .మునిరాజు జనరల్ సెక్రెటరీగా షబ్బీర్ హుస్సేన్,, ట్రెజరర్ గా శ్రీ మేరీ సూర్య కుమారి,, గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వెనుకబడిన వసతి గృహ అధికారులు వెంకటపతి,, సురేష్, వెంకన్న గౌడ్,, శ్రీనివాస నాయక్ ,,పాల్గొన్నారు.

## మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలి




**పాణ్యం,ఆగస్టు,13, పల్లె వెలుగు:** మహిళలకు సురక్షితమైన వాతావరణము కల్పించాలని ఉమెన్స్ ఇన్ డేటా సైన్స్ గూగుల్ డెవలపర్ నిపుణురాలు, చీఫ్ డేటా సైంటిస్ట్ ఉషా రెంగ రాజు పేర్కొన్నారు. బుధవారం ఆర్ జి ఎం ఇంజనీరింగ్ కళాశాలలో సి ఎస్ ఈ (డేటా సైన్స్) విభాగం ఆధ్వర్యంలో ఉమెన్స్ ఇన్ డేటా సైన్స్ సదస్సు ప్రారంభించారు. ఈ సదస్సులో గూగుల్ డెవలపర్ గ్రూప్ మేనేజర్ రాధిక పాల్గొన్నారు. దేశంలో 4వ చాప్టర్ గా గుర్తింపు పొందిన విడ్స్ క్యాంపస్ అంబాసిడర్ ఆర్జీఎం కళాశాల విద్యార్థిని శైలజ చెర్లోపల్లి ఆధ్వర్యంలో సదస్సు ప్రారంభించారు. ఈ సదస్సులో వక్తలు మాట్లాడుతూ మహిళల సమస్యలు డేటా సైన్స్ ద్వారా ప్రత్యక్షంగా పరిష్కరించగలుగుతామన్న విషయం ఈ కార్యక్రమాల ద్వారా వెల్లడైందని ఆమె పేర్కొన్నారు. మహిళల ప్రాతినిధ్యంలో పెద్ద లోటు ఉందన్నారు. మహిళలకు సురక్షితమైన వాతావరణం, రక్షణ కల్పించాల్సి ఉందన్నారు. మహిళలు కొత్త టూల్స్ అన్వేషించేందుకు, పరిశోధనలు పంచుకునేందుకు, వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి మద్దతు ప్రోత్సాహం కల్పించడానికి సమూహాన్ని సృష్టిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎండి శివరాం, ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్,డాక్టర్ భాస్కరరావు,విక్రమ్ చంద్ర పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం.. ప్రజలకు హైడ్రా కమిషనర్ సూచన

హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. అధికారులకు ప్రజలు సహకరించాలని సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ మాట్లాడుతూ, భాగ్యనగరంలోని వివిధ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. 51 డీఆర్ఎఫ్, 151 మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లను సిద్ధంగా ఉంచామని ఆయన వెల్లడించారు. హైడ్రా బృందం 9 బోట్లను, ఎన్డీఆర్ఎఫ్ 6 బోట్లను సిద్ధంగా ఉంచిందని అన్నారు. హైదరాబాద్ నగరంలో 450 వరకు నీరు నిలిచే ప్రాంతాలు ఉన్నాయని, ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం అధికారులను సిద్ధం చేశామని తెలిపారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. నాలాలు, మూసీ పరివాహక ప్రాంతాల్లో, ముంపు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. హుస్సేన్ సాగర్ నుంచి నీటిని ఎప్పటికప్పుడు విడుదల చేస్తూ జీహెచ్ఎంసీ అప్రమత్తంగా ఉందని తెలిపారు. అందరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆయన కోరారు.

## గాజులదిన్నె ప్రాజెక్టును ప్రత్యక్షంగా పరిశీలించిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు-13** సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ బుదవారం గాజులదిన్నె ప్రాజెక్టును సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ప్రాజెక్టు గేట్ల పనితీరు, నీటి మట్టం స్థాయి, నిల్వ సామర్థ్యం, ప్రవాహ నియంత్రణ వ్యవస్థ, భద్రతా పనితీరు పరిశీలించారు. ఈ సందరరేగా సంబంధిత ఇరిగేషన్ శాఖాధికారుల నుండి ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, గేట్ల, మరియు వివిధ మరమ్మత్తులు, ప్రస్తుతం వర్షాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర ప్రణాళికలపై పూర్తి నివేదిక తీసుకున్నారు. ప్రాజెక్టు వద్ద భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించడంతో పాటు, పక్క గ్రామాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రాజెక్టు పరిసరాల్లో శుభ్రత, పర్యావరణ సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైతే వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆయన సూచించారు. వరద నియంత్రణ చర్యలలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదని అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే నీటి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వరి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



## రైతులు వ్యవసాయ సీజన్ దృష్ట్యా ఎరువులు సకాలంలో సేకరించుకోవాలి

### బాలవర్ధిరాజు, ఆదోని వ్యవసాయ సంచల కులు



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు** రైతులు ప్రస్తుత సీజన్ ద ృష్ట్యా ఎరువులను సేకరించుకోవాలని ఆదోని సహాయ వ్యవసాయ సంచాలకులు బి బాలవర్ధిరాజు రైతులకు సూచించారు కర్నూలు జిల్లా రైతులకు ఎరువుల సరఫరా సజావుగా కొనసాగించడానికి, ఈరోజు కర్నూలు రేక్ పాయింట్ వద్ద ఆర్సిఎఫ్ (%=జఖీ%) కంపెనీకి చెందిన ఎరువుల రేక్ చేరుకుంది. ఈ రేక్‌లోని ఎరువులను ఆదోని డివిజన్ పరిధిలోని ప్రైవేట్ ఎరువుల దుకాణాలకు కేటాయింపు చేయడం జరిగింది అన్నారు.కౌతాళం మండలం %--% 121 మెట్రిక్ టన్నులు, ఆదోని మండలం 24 మెట్రిక్ టన్నులు, కోసిగి మండలం 65 మెట్రిక్ టన్నులఆర్సిఎఫ్ కంపెనీ ఈ కేటాయింపులను సంబంధిత మండలాల్లోని ప్రైవేట్ ఎరువుల దుకాణదారులకు అందజేసింది. దీని ద్వారా రైతు సోదరులు తమ ప్రాంతాల్లో తగిన ఎరువులు సులభంగా అందుబాటులో పొందే అవకాశం కలుగుతుంది అన్నారు కేటాయించిన మండలాల్లోని గుర్తింపు పొందిన ప్రైవేట్ ఎరువుల దుకాణాల నుండి మాత్రమే కొనుగోలు చేసి, మరియు రసీదు తప్పకుండా రైతులు తీసుకోవాలన్నారు.

## క్రిష్టిపాడు గోవిందిన్నే గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**దొర్నిపాడు ఆగస్టు 13 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోనిక్రిష్టిపాడు %ఎ%. గోవిందిన్నె గ్రామాలలో బుధవారంమండల వ్యవసాయ అధికారిని ప్రమీలఅధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సమావేశం లో మండల వ్యవసాయ అధికారినిమాట్లాడుతూ ప్రతి రైతు ఖచ్చితంగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు.పంట నమోదు చేయించడం వలన ప్రక ృతి వైపరీత్యం వల్ల పంట నష్టం జరిగితే నష్టపరిహారం పొందవచ్చని అలాగే మద్దతు ధరలకు పంటను విక్రయించవచ్చు అని తెలిపారు. ఎరువులు మరియు పురుగు మందుల వాడకం మోతాదు కు మించి వాడకూడదని తెలిపారు.నానో యూరియా మరియు నానో %ణాూ% వాడకం పై అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం లో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## గురురాజా లో అట్టహాసంగా శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తు వేడుకలు







**నంద్యాల ప్రతినిధి:: ఆగస్టు 13 (పల్లె వెలుగు)** ద్వాపర యుగానికి యుగపురుషుడు శ్రీకృష? పరమాత్ముని జన్మదినాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ నందు గల శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో ముందస్తు శ్రీక ృష? జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లుగా స్కూల్ డైరెక్టర్ పి .షేక్షావలి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కిండర్ గార్డెన్ చిన్నారుల బాలక ృష?ని వేషధారణలు గోపికల ప్రదర్శనలు, వెన్నను ఆరగించే ద ృశ్యాలు, ఉట్టి కొట్టే సన్నివేశాలు, గోపికలతో బాలక ృష?ని న ృత్య ప్రదర్శనలు అబ్బురపరిచాయి. పురోహితుల సమక్షంలో శ్రీక ృష?ని జన్మాష్టమి వేడుకలను సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీక ృష? భగవానుని స్తుతిస్తూ విద్యార్థుల శ్లోకాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఆయురారోగ్యాలతో చక్కని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని దేవదేవుని స్తుతిస్తూ పురోహితులు ఆశీర్వదించారు .సాంస్క ృతిక న ృత్య ప్రదర్శనలు బ ృందావనం ఉట్టిపడే విధంగా అలరించాయి. సందరరేగా డైరెక్టర్ మాట్లాడుతూ వాళ్ళ దశలో పిల్లలకు మన సంస్క ృతి సంప్రదాయాలు పెద్దలపట్ల గౌరవభావన ఏ విధంగా ఉండాలో తెలుసుకోవడానికి ఈ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని విద్యార్థులకు తెలుపుతూ శ్రీక ృష? జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.



# సెప్టెంబర్ 4వ తేదీన నిర్వహించనున్న వినాయక నిమజ్జనం ఉత్సవం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయండి



## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సెప్టెంబర్ 4వ తేదీన నిర్వహించనున్న వినాయక నిమజ్జనం ఉత్సవం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 4 వ తేదీన వినాయక నిమజ్జన ఉత్సవం సందరరేగా ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో బుధవారం జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు..సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ఉత్సవ నిర్వహణ కు సంబంధించి ఆయా శాఖలకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.. శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి సమస్యలు రాకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జనానికి ముందు రోజు నుండి మద్యం అమ్మకాలు జరగకుండా డ్రై డే పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. బారికేడింగ్ ఏర్పాట్లు చేయాలని రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. కెసి కెనాల్ లో నీటి ప్రవాహం నిమజ్జనానికి తగినట్లుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విగ్రహాల నిమజ్జనానికి తగినన్ని క్రేన్ కు, డ్రైవర్లు, మెకానిక్ లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..క్రేన్ లకు ఫిట్నెస్ ఉందా లేదా చెక్ చేసి సర్టిఫై చేయాలని ట్రాన్స్పోర్ట్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు..నిమజ్జన మార్గంలో కిందకు వేలాడి ఉన్న కరెంట్ తీగలు అడ్డు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు..ఘాట్ల వద్ద లైఫ్ జాకెట్ లు, బోట్లు, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండే విధంగా మత్స్య శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లైఫ్ జాకెట్, ఫైర్ వెహికల్స్, లైఫ్ బాయ్స్, రెస్క్యూ టీమ్ లను కూడా అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాని అగ్నిమాపక శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఘాట్ల వద్ద అంబులెన్స్, మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎంహెచ్ఓ ని అదేశించారు. అలాగే పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..నిమజ్జనం సమయంలో కేబుల్ వైర్లు తగలకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..కర్నూలు ఆర్డీఓ,మున్సిపల్ కమిషనర్, డీఎస్పీ నిమజ్జన మార్గాన్ని పరిశీలించి, సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు అన్ని ప్రాంతాల్లో నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ...జిల్లాలో అన్ని ప్రాంతాల్లో జరిగే నిమజ్జనోత్సవానికి పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తుందని తెలిపారు..వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేలా పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు..పర్మిషన్ ఇచ్చిన విధంగా మండపాల ఏర్పాటు, నిమజ్జనం జరిగేలా చూడాలన్నారు..వినాయక మండపాలలో సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు...ప్రజలకు ఇబ్బంది కలిగించేలా రోడ్లపై వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జనం సందరరేగా ప్రభుత్వపరంగా తీసుకోవలసిన పలు అంశాలను కలెక్టర్ ద ృష్టికి తీసుకువచ్చారు. సమావేశం లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ,అడిషనల్ ఎస్ పి హుసేన్ పీరా, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, కర్నూలు ఆర్డీఓ సందీప్ నాయక్, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్, డీఎస్పీ బాబూ ప్రసాద్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ ఉమాపతి, డి ఎం అండ్ హెచ్ ఓ శాంతి కళ, డిటిసి శాంత కుమారి ఇతర జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, కర్నూలు జిల్లా గణేష్ ఉత్సవ సమితి కమిటీ అధ్యక్షులు వేణుగోపాల్, కార్యదర్శి గోరంట్ల రమణ, కర్నూలు నగర అధ్యక్షులు రంగస్వామి, కార్యదర్శి గిరిరాజు వర్మ, జిల్లా సమన్వయ కార్యదర్శి నాగఫణి శాస్త్రి, సహ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, పత్తికొండ నుంచి గోవర్ధన్, ఆదోని నుండి నీలకంఠ, కోడుమూరు నుండి కిరణ్,నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ లో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** హర్ ఘర్ తిరంగాలో భాగంగా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో బైక్ ర్యాలీని నిర్వహించారు... కలెక్టర్ కార్యాలయం నుంచి మెడికల్ కళాశాల, రాజ్ విహార్ సర్కిల్, కిడ్స్ వరల్డ్ మీదుగా పాత బస్టాండ్ లోని కొండారెడ్డి బురుజు వరకు సాగిన బైక్ ర్యాలీలని ఎంపీ బస్తిపాటి నాగరాజు జెండా ఊపి ప్రారంభించారు... అనంతరం ఆయన ర్యాలీలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు తమ ఇళ్ల పై జాతీయ జెండాలను ఎగుర వేయాలని పిలుపునిచ్చారు...త్రివర? పతాకం తమ ఇళ్ల పై ఎగురవేయటం ద్వారా ప్రతిఒక్కరిలో జాతీయభావం పెంపొందుతుందన్నారు...ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నవ్య, డీ.ఈ.ఓ శ్యామ్యూల్ పాల్,మున్సిపల్ కమీషనర్ విశ్వనాధ్, సెట్కూరు సీ.ఈ.ఓ వేణు గోపాల్ పాల్గొన్నారు..



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ అవయవ దాన దినోత్సవం

## -గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ లో అవయవ దానంపై అవగాహన సదస్సు

**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 13 . పల్లె వెలుగు :**ఆగస్టు 13 ప్రపంచ అవయవ దాన దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ స్థానిక శ్రీ గురు రాఘేంద్ర బ్యాంకు కోచింగ్ కేంద్రంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి. దస్తగిరి రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవిక ృష?, సీనియర్ వైద్యులు డాక్టర్ గెలివి సహదేవుడు పాల్గొని విద్యార్థులకు అవయవ దాన ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు.ఈ సందరరేగా అవయవ దానం పై ప్రజా అవగాహన కరపత్రాన్ని డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి విడుదల చేశారు.క్లబ్ కోశాధికారి అమిదేల జనార్ధన్ సౌజన్యంతో అవయవదానంపై ప్రసంగించిన పదిమంది విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు.వైద్యులు డాక్టర్ రవి క ృష?, డాక్టర్ సహదేవుడు ప్రసంగిస్తూ మనిషి సాధారణంగా మరణించిన తర్వాత మరణించిన ఆరు గంటల లోపు రెండు నేత్రాలను దానం చేయవచ్చుని, బ్రతికి ఉన్న సమయంలో తమకున్న రెండు మూత్రపిండాలలో ఒక దానిని, అదేవిధంగా కొంత భాగం కాలేయాన్ని, కొంత భాగం చర్మాన్ని దానం చేయడానికి అవకాశంఉంటుందన్నారు.వివిధ కారణాల రీత్యా ప్రమాదాలలో బ్రెయిన్ డెత్ (జీవన్ మ ృతుడు)అన్న స్థితికి చేరుకున్న మనుషుల నుండి బంధువుల అనుమతితో గుండె, మూత్రపిండాలు ఊపిరితిత్తులు, ప్యాంక్రియాస్, కాలేయం, రెండు నేత్రాలు అవసరం ఉన్న వారికి అమర్చి పునర్జన్మను ప్రసాదించే అవకాశం ఉంటుందన్నారు.ప్రతి ఏటా దేశంలో అవయవ దానం లభించక ఐదు లక్షల మంది మరణిస్తున్నారని,లక్షన్నర మంది మూత్రపిండ అవయవం అవసరం ఉన్నవారు, ప్రతి ఏటా పది లక్షల మంది నేత్రాలలో కార్నియా మార్పు ద్వారా కంటి చూపు కోసం ఎదురు చూస్తున్న వారు ఉన్నారని తెలిపారు. బ్రెయిన్ డెత్ అయిన వారి బంధువులకు

అవయవదానంపై అవగాహన కలిగితే వీరందరికీ పునర్జన్మను అందించే అవకాశం దొరుకుతుందని, అవయవదానంపై ప్రజలలో అవగాహన పెంచడం కోసం మేధావులు, స్వఛరేద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి తాతి రెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, అధిక సంఖ్యలో బ్యాంక్ కోచింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.







# జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎరువులు పురుగుల మందు దుకాణాలలో ఆకస్మికంగా తనిఖీ.



**నంద్యాల ప్రతినిధి:: ఆగస్టు 13 (పల్లె వెలుగు)** అనగా 13.08.2025 వ తేదీ న జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నంద్యాల లోని ఎరువుల మరియు పురుగు మందుల దుకా ణాలలో సహాయ వ్యవసాయ సంచాలకులు, నంద్యాల వారు శ్రీ ఆంజనేయ మరియు మండల వ్యవసాయ అధికారి నంద్యాల వారితో కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.తనిఖీలో భాగంగా దుకాణం లోని ధ్రువపత్రాలను స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్స్, అలాగే యూరియా భౌతిక నిలువలు మరియు ఈ పాస్ మిషన్ లలో వున్న స్టాక్ వివరాలను సరి చూడడము జరిగినది వారికి వచ్చిన ఎరువుల స్టాక్ లను మరియు బిల్లులను తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల వారు నున్నా వెంకటేశ్వర్లు మాట్లాడ్తూ మండలములోని ప్రతి ఎరువుల మరియు పురుగు మందుల యాజమానులు ప్రభుత్వం ( వ్యవసాయ శాఖ)నుండి అనుమతులు వున్న ఎరువులు మరియు పురుగు మందులు మాత్రమే అమ్మాలని, స్టాక్ బోర్డ్ ప్రతి రోజూ అప్డేట్ చేయాలని, ఎరువులు మరియు పురుగు మందులు కొన్న ప్రతి రైతు కి బిల్లు కచ్చితంగా ఇవ్వాలని తెలియజేశారు.ప్రతి ఎరువుల ధుఖాన యాజమానులు తప్పని సరిగా %×ఖీమీ% మెషీన్ లో మరియు ఫిజికల్ స్టాక్ రిజిస్టర్ స్టాక్ లు సమానంగా వుండాలని, అలాగే ఎరువులు క ృత్రిమ కొరత స ృష్టించి గరిష్ట చిల్లర ధర కన్నా ఎవరైనా ఎక్కువగా అమ్మితే వారిపై %ఖీజూ% 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.**ఇట్లు:** మండల వ్యవసాయ అధికారి నంద్యాల మొబైల్:8331057471.

# పంచాయతీ పురోగతిపై శిక్షణా కార్యక్రమం.



**రుద్రవరం.పల్లె వెలుగు :** పంచాయతీ పురోగతి సూచిక పరివర్తన వ్యాప్తిపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఎంపీడీవో భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమానికి ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయా శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. శిక్షణా కార్యక్రమానికి హాజరైన ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యదర్శులు, అధికారులకు ట్రైనర్లు పాములేటి, షాహి నూర్, అరవింద నాయక్, గ్రామ పంచాయతీల నుంచి ఇవ్వవలసిన నివేదికలను అంశాల వారీగా పరిశీలించి వాటిని ఆమోదించే విధానాలను శిక్షణా కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలస్వామి, పర్యవేక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, సీనియర్ అసిస్టెంట్ షుద్రక్ బాబు,జూనియర్ అసిస్టెంట్ హరికిషన్ ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం,పి ఆర్ ఏఈకమల్‌సాహెబ్,అయ్యా శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించండి

## ఎల్ఆర్‌యస్ అవగాహన సదస్సులో జేసి బి.నవ్య

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అనధికార లే ఔట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకాన్ని అర్హులైన వారు వినియోగించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య సూచించారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఎల్ఆర్‌యస్ పథకంపై లైసెన్స్ ఇంజనీర్లతో జేసి, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందరరేగా జేసీ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకంలో కొన్ని సవరణలు చేస్తూ ప్రభుత్వం జీఓ 134 జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ 30కి ముందు ఏర్పాటైన అనధికార లేఔట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందన్నారు. ఇందుకు అక్టోబర్ 24వ తేదీలోపు రూ.10 వేలు చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది తనిఖీ చేసి ధ్రువీకరించిన తర్వాత మార్కెట్ విలువలో 14 శాతం అపరాధ రుసుం చెల్లించి క్రమబద్ధీకరించుకోవచ్చన్నారు. 45 రోజు ల్లోపు పూర్తి రుసుం చెల్లించిన వారికి 10 శాతం రాయితీ, 45 నుంచి 90 రోజుల వ్యవధిలో చెల్లిం చిన వారికి 5 శాతం రాయితీ ఉంటుందన్నారు. గడువులోపు క్రమబద్ధీకరించుకోని అనధికార లేఔట్లు, ప్లాట్లకు విద్యుత్ సౌకర్యం, నీటి సరఫరా, డ్రైనేజీ వంటి సదుపాయాలకు అనుమతి ఉండదని వెల్లడించారు. ఈ పథకాన్ని యజమానులు, రియల్టర్లు వినియోగించుకునేలా లైసెన్స్ ఇంజనీర్లు చొరవ చూపాలని జేసీ సూచించారు. ఆర్‌డిటిటిపి సంజీవ్ కుమార్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.




# గుండెపోటుతో వైసిపి సీనియర్ నాయకుడు లక్ష్మి రెడ్డి మృతి.



**రుద్రవరం. పల్లె వెలుగు :** మండలంలోని ఎల్లా వత్తుల గ్రామానికి చెందిన చౌక దుకాణం డీలర్ వైసిపి సీనియర్ నాయకుడు యాదగిరి లక్ష్మిరెడ్డి ( 74) గుండెపోటుతో మ ృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మంగళవారం రాత్రి హఠాత్తుగా గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా ఆయన మ ృతి చెందాడు అన్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారన్నారు. లక్ష్మి రెడ్డి మ ృతి పట్ల పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# మెరుగైన పారిశుద్ధ్యానికి వార్డు స్థాయి ప్రణాళికలు

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలో మెరుగైన పారిశుద్ధ్య పనుల నిర్వహణకు వార్డు స్థాయిలో ప్రణాళికలు రూపొందించుకొని, సంబంధింత అధికారులు సమన్వయంతో అమలు చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. బుధవారం పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. స్వఛ్ేసర్వేక్షన్ రాష్ట్ర నోడల్ అధికారి ఉదయ్ సింగ్ వీడియో కానారేన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. 100% ఇంటింటి చెత్తా సేకరణ, పకడ్బందీగా పూడికతీత పనులు, ప్లాస్టిక్ వాడకం నిషేధం, చెత్తకుప్పల తొలగింపు కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించండి

**-పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 13 . పల్లె వెలుగు :జిల్లాలోని ప్రజలందరూ మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని రక్షించడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తమ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం అనే నినాదంతో కూడిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఈ నెల 27వ తేదీ జరిగే వినాయక చవితి పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకో వాలన్నారు. పర్యావరణానికి హాని కలవకుండా రసాయనా లతో చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను పూజించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రసాయనాలతో చేసిన విగ్రహాలలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినియోగం వల్ల పర్యావరణానికి పెను నష్టం వాటితోందన్నారు. పిఓపి విగ్రహాల తయారీలో ఉపయోగించే జిప్సం సలారే మెగ్నీషియం మరియు సీసం వంటి రసాయనాలు అత్యంత ప్రమాదకరమైనవి ఇవి సాధారణంగా నీటిలో త్వరగా కరగవని వాటి ప్రభావం మానవుల పైనే కాకుండా మొక్కలు మరియు జంతువులపై కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. రసాయనాలు కలిపిన నీటిలో ఊపిరితిత్తుల సమస్యలు, కంటి సమస్యలు మరియు మరణాలు కూడా సంభవిస్తాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు పిఓపి తో చేసిన వినాయక విగ్రహాలకు బదులు మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలన్నారు.ఈనెల 25వ తేదీ 2 వేల వినాయక విగ్రహాలు పంపిణీ.వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈనెల 25వ తేదీ నంద్యాల కలెక్టరేట్లో మట్టి



వినాయక విగ్రహాలపై అవగాహన కల్పిస్తూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్ రెడ్డి, ఏఈఈ రామక ృష?, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం జలాశయం కు కొనసాగుతున్న వరద ఉధ ృతి

**నిండుకుండలా తలపిస్తున్న శ్రీశైల జలాశయం**

**జలాశయం 7 క్రస్ట్ గేట్లు 10 అడుగుల మేర తెరిచిన అధికారులు**



పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్..... నంద్యాల జిల్లా శ్రీశైలం జలాశయానికి మళ్లీ వరద ప్రవాహం కొనసాగుతున్నది శ్రీశైలం ఎగువ పరీవాహక ప్రాంతాలైన జూరాల నుంచి భారీగా వరద రావడంతో అధికారులు 7 క్రస్ట్ గేట్లు 10 అడుగుల మేర తెరచి దిగువన ఉన్న నాగార్జునసాగర్ కి నీటిని విడుదల చేశారు. జూరాల నుంచి 90 వేల 980 క్యూసెక్కుల వరదనీరు సుంకేసుల నుంచి 42 వేల 669 క్యూసెక్కుల వరదనీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుంది దీనితో వరద ఉద ృతి కొనసాగుతుండటంతో శ్రీశైలం జలాశయానికి మొత్తంగా ఇన్ ఫ్లోగా 1 లక్ష 37 వేల 399 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 2 లక్ష 54 వేల 784 క్యూసెక్కులుగా ఉంది శ్రీశైలం జలాశయం పూర్తిస్దాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.70 అడుగులగా ఉంది పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 202.0050 టీఎంసీలుగా నమోదైంది శ్రీశైలం కుడి ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి పూర్తిస్థాయిలో కొనసాగుతుంది....

# ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి



**-డిసెంబర్ నాటికి వివిధ దశలలో ఉన్న ఇల్లు పూర్తి చేయాలి**

**-పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 13 . పల్లె వెలుగు ):హౌసింగ్ పథకం ద్వారా జిల్లాకు మంజూరైన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.కలెక్టరేట్లోని తమ చాంబర్లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని హౌసింగ్ రిలేటెడ్ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి అయ్యేటట్లు చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి రోజురోజుకు పురోగతి కనిపించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు ద ృష్టిలో పెట్టుకోని పనిచేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశాలు ఏర్పాటు చేసి మరింత పురోగతి సాధించాలన్నారు. నంద్యాల జిల్లాకు మొత్తం 59239 ఇల్లు మంజూరు కాగా అందులో 31682 ఇల్లు పూర్తయ్యాయని మిగిలినవి వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేయాలన్నారు. గతంలో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి అడ్వాన్స్ పేమెంట్ ఇవ్వడం జరిగిందని ఇవన్నీ పూర్తి అయ్యేటట్లు చూడాలన్నారు. ఐ హెచ్ హెచ్ ఎల్ టాయిలెట్స్ జిల్లాకు మొత్తం 23707 మంజూరయ్యాయని ఇందులో 11661 టాయిలెట్స్ పూర్తయ్యాయి మిగతావి డిసెంబర్ నాటికి పూర్తి చేయాలన్నారు. పీఎం జన్మాన్, ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయమహా అభియాన్ పథకం కింద జిల్లాలో చెంచులకు 526 ఇల్లు మంజూరయ్యాయని ఇందులో 221 ఇల్లు పూర్తయ్యాయని మిగిలినవి వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. హౌసింగ్ అధికారులు పేదల ఇళ్ల నిర్మాణాలను సీరియస్ గా తీసుకొని నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈలు, ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్





నంద్యాల ప్రతినిధి, ఆగస్టు 13:-(పల్లె వెలుగు) నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విషు? చరణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. జాతీయ పతాక ఆవిష్కరణ మొదలు కొని కార్యక్రమం ఆద్యంతం వరకు చేస్తున్న ఏర్పాటులను జెసి పరిశీలించారు. వేదిక బ్యాక్ డ్రాప్, పోలీస్ సాయిద దళాల మార్చి ఫాస్ట్ ను స్వాతంత్ర సమర యోధుల సన్మానం తదితర ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు. డి ఆర్ డి ఏ, డ్వామా వ్యవసాయం, స్త్రీసంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమం, వైద్య ఆరోగ్యం, ఉద్యానం, సూక్ష్మ సేద్యం సివిల్ సప్లైస్, జిల్లాలోని తదితర శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన చూపరులను ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అభివ ృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే ఛాయా చిత్ర ప్రదర్శనలు, అధికారులకు, విఐపి లకు గ్యాలరీల ఏర్పాటు మంచినీటి వసతి వాహన పార్కింగ్ వంటి ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో రాణించాలి : బిసి రాజారెడ్డి.

**కరాటేలో సత్తా చాటిన బనగానపల్లె యువ క్రీడాకారులు.**

**జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వారిని ఘనంగా సత్కరించిన బిసి రాజారెడ్డి**

బనగానపల్లె ప్రతినిధి:: ఆగస్టు 13 (పల్లె వెలుగు) బనగానపల్లె కరాటే క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలి బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి సూచించారు. ఇటీవల తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో బనగానపల్లె జెన్ స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన కరాటే క్రీడాకారులు పాల్గొని సత్తా చాటారు. పది మంది కరాటే క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందరరేగా జాతీయ స్థాయి ఎంపికైన కరాటే క్రీడాకారులు ఎన్. నిహారా, డి. శ్రీ దీత్య , టి. దివ్య , ఎ. నాగ సత్విక్ , డి. నవదీప్ యాదవ్ , ఆర్. బాలాజీ , కె. సాయి చరణ్ తేజ, ఎం. అనిల్ కుమార్ , ఎం. చైతన్య రెడ్డి, ఎస్. థమీమ్ రాజా లను మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ఘనంగా సత్కరించారు. విద్యార్థి దశలోని ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరం అన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ రక్షణతో పాటు శారీరక ద ృఢత్వం, మానసికంగా ఉల్లాసం లభిస్తుందన్నారు. భవిష్యత్తులో జరిగే మరిన్ని పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచి బనగానపల్లెకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విజేతలకు సూచించారు. కరాటే యొక్క ఆత్మరక్షణ ప్రయోజనాలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపు, అలాగే ప్రభుత్వ 3% క్రీడాకారుల రిజర్వేషన్ ప్రయోజనాలను వివరించారు. స్పోర్ట్స్ కోటా సర్టిఫికేట్ విద్యా, ఉద్యోగ అవకాశాలలో ఉపయోగం గురించి తెలియజేశారు.



బనగానపల్లె ప్రాంత విద్యార్థిని , విద్యార్థులను కరాటే లో ప్రోత్సహిస్తున్న జెన్ స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ కోచ్‌లు డి. కళ్యాణ్ బాబు, ఎం. సూర్య వంశీ మాస్టర్లను బిసి రాజారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా (%ఖాూ×%) మరియు కరాటే అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనుబంధంగా పనిచేస్తున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు డా. కోలా ప్రతాప్ కుమార్ కు కరాటే క్రీడాకారులు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.

## కార్పొరేషన్ రుణాలు మంజూరు ఎప్పుడు? డివైఎఫ్ఐ

ప్రొద్దుటూరు ఆగస్టు 13 పల్లె వెలుగు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు నిరుద్యోగులకు ఎప్పుడూ ఇస్తారని డివైఎఫ్ఐ, జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ ప్రశ్నించారు. బుధవారం నాడు పొద్దుటూరులోని తాసిల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ తహసిల్దార్ అజయ్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందరరేగా శివకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని అన్నారు.ఎస్సీ,బీసీ,మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా ఎన్నికల ప్రచారంలో యువతకు రుణాలు మంజూరు చేస్తామని గత ప్రభుత్వం లాగా కార్పొరేషన్ లు ఖాళీగా ఉంచమని నిధులు కేటాయించి కార్పొరేషన్ ల ద్వారా రుణాలు అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారని అన్నారు.అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఇంతవరకు రుణాలు మంజూరులో జాప్యం జరుగుతుందని అన్నారు. పేరుకే కార్పొరేషన్లు ఉన్నాయని నిధులు మాత్రం సున్నా అన్నారు.నిరుద్యోగుల ద్వారా దరఖాస్తులు స్వీకరించి,బ్యాంకుల ద్వారా ఇంటర్వ్యూ లు కూడా పూర్తి చేశారని కానీ అర్హుల జాబితా ఇంత వరకు విడుదల చేయలేదని అన్నారు.కార్పొరేషన్ నిధులను పక్క సంక్షేమ కార్యక్రమాలకు వాడడం ద్వారా కార్పొరేషన్లు ఖాళీగా ఉన్నాయని అన్నారు.దీని ద్వారా నిరుద్యోగులకు మొండి చేయి చూపించడమే అన్నారు.స్వయం ఉపాధి ద్వారా సబ్సిడి కింద రుణాలు వస్తె వ్యాపారాలు చేసుకోవాలని ఆశగా ఎదురు చూస్తున్న యువతకు నిరాశే మిగులుతున్నది అన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రుణాలు మంజూరు చేయాలని లేని పక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి విశ్వనాథ్ పాల్గొన్నారు.




## సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోండి

**:-తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి**

ప్రొద్దుటూరు ఆగస్టు 13 పల్లె వెలుగు ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని పేద వారు సద్వినియోగం చేసుకోవాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి సూచించారు.ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని 70 మంది రోగులకు రూ.48,61,986 లక్షల సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పేద కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు.కొండారెడ్డి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయ నిధికి పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తున్నట్లు చెప్పారు.ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి చొరవతో రాష్ట్రవ్యాప్తంగా సీఎం సహాయ నిధి చెక్కుల్లో ఎక్కువ మొత్తంలో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి వస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ అభివ ృద్ధి సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు.




## పులివెందుల నియోజకవర్గ శాసన సభ్యులు,మాజీ ముఖ్య మంత్రి శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు చెసిన వ్యాఖ్యలు ధయ్యాలూ వేదాలు వర్ణించనట్లు గా ఉన్నాయ్ .

పులివెందుల ఆగస్టు 13 పల్లె వెలుగు పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి మాట్లాడుతు ఏజగన్ మోహన్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ,మాణిక్ ఠాగూర్ గురించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఏరాహుల్ గాంధీ గారికి ఎవరితోనూ హాట్ లైన్ లో ఉండాల్సిన అవసరం లేదు.ఆయన ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న వ్యక్తి.ఏఓట్ల చోరిపై రాహుల్ గాంధీ గారు దేశం లో ఒక యుద్ధమే చేస్తున్నారు.ఏమన రాష్ట్రం లో కూడా ఓట్ల చోరి జరిగింధని మిరు నమ్మితే మీ ఎంపీ లతో, ఎమ్మెల్యే ,కార్యకర్తలు,నాయకులతో ఢిల్లీలో పోరాటం చేయండి.ఆ పోరాటానికి మా నాయకుడు రాహుల్ గాంధీ మద్దతు ఇవ్వకపోతే అప్పుడూ మాట్లాడాలి.ఏమా కాంగ్రెస్ పార్టీ ఐసిసి ప్రధాన కార్యదర్శి,ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాణికం ఠాగూర్ మీధ జగన్ మోహన్ రెడ్డి గారు మాట్లాడిన తీరు అసలు బాగులేదు.ఏవాడు వీడు అంటున్నారు.మాణికం ఠాగూర్ గారు పార్లమెంట్ సబ్యులు, కాంగ్రెస్ పార్టీ తరుపున లోక్‌సభ విప్.ఏరాజకీయాల్లో జగన్ మోహన్ రెడ్డి గారు 5 సంవత్సరాలు ప్రతిపక్ష%శీ% లో ప్రతిపక్షనాయకుడిగా,5 సంవత్సరాలు అధికార పక్షంలో ముఖ్య మంత్రి గా,మా రాజశేఖర్ రెడ్డి గారు సీఎం గా ఉన్నపుడు ఎంపీ గా,ఒక పార్టీ ఆదినాయకుడుగా ఉన్నారు.ఏమీరు హుందా తనంగా మాట్లాడాలి కానీ ఇటువంటీ వ్యాఖ్యలు చేయడం మీకు తగధు.ఏమాణిక%శీ% ఠాగూర్ గారికి జగన్ మోహనరెడ్డి గారు క్షమాపణ చెప్పాలని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ తరుపున డిమాండ్ చేస్తున్న



## అర్హులైన రైతులు అన్నదాత సుఖీభవ పథకం కి దరఖాస్తు చేసుకోవచ్చు.మండల వ్యవసాయ అధికారి.




**సి బెళగల్ పల్లెవెలుగు ఆగస్టు 13** పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం నిర్వహించిన మండల వ్యవసాయాధికారి సి.బెళగల్ మండలంలోని బురాన్ దొడ్డి రైతు సేవ కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ బురాన్ దొడ్డి రైతు సేవ కేంద్రం నందు పోలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద ఇంకా ఎవరైనా అర్హులై ఉండి అన్నదాత సుఖీభవ సొమ్ము జమకానివారు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రం నందు సంప్రదించి గ్రీవెన్స్ రూపంలోఇవ్వాలి అని తెలిపారు. అదేవిధంగా రైతులు తమ బ్యాంకు ఖాతాకు ఆధార్ మరియు ఎన్ పిసిఐ ఇన్ యాక్టివ్ కలిగిన రైతుల జాబితా తమ గ్రామంలోని రైతు సభ కేంద్రం నందు ప్రదర్శించారు. మండలం మొత్తం మీద 267మంది రైతులు ఇనాక్టివ్ ఉన్న రైతులను గుర్తించిచారు. త్వరగా వెళ్లి ఎన్పీసీఐ లింకు చేయించుకున్న ఎడల వారికి అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ సొమ్ము జమవుతుందని తెలిపారు. వచ్చేవారం సోమవారంనాటికి ఎన్ పిసిఐ చేయించుకున్న వారికి అన్నదాత సుఖీభవ సొమ్ము జమవుతుందని చివరి తేదీగా తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి ప్రకటన ద్వారా తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలో పత్తి పొలం నందు పొలం పిలుస్తుంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈఓ హిమబిందు మరియు విఏలు సాయి తేజ గౌడ్, ఉమాదేవి రైతులు హనుమంత, రామాంజనేయులు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో వసతులు లేక వివాహాలకు అవస్థలు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో వివాహాలు చేసుకొనే వారికి సరైన వసతులు లేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. వర్షంకురిస్తే క్షేత్ర పరిసర ప్రాంతాల్లో ఎక్కడ వివాహాలు చేసుకునేందుకు వీలులేక వారు పడుతున్న అవస్థలు వర?నాతీతం. మహానందీశ్వరుని సన్నిధిలో వివాహాలు చేసుకునేందుకు స్థానికులే కాక, పలు జిల్లాలకు చెందిన వారు ఆసక్తి చూపుతారు.క్షేత్రంలో వివాహాలు చేసుకునేందుకు దేవస్థానం వారు వివాహల కోరకు రూ.1000, ఫోటోలు, వీడియోలు తీసుకునేందుకు రూ.600 రుసుము కట్టించుకుంటారు. రూ.1,600 రుసుము తీసుకుంటున్న ఎక్కడ కూడా ఏలాంటి సరైన వసతులు కల్పించకపోవడం పై వివాహాలు చేసుకునే వారు పలు విమర్శలు చేస్తున్నారు. చిన్న పాటి వర్షం పడితే చాలు క్షేత్ర పరిధిలో ఎక్కడ వివాహాలు చేసుకునేందుకు వసతులు లేవు. వారు తీసుకున్న అద్దె గదుల్లోనే వివాహాలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కనీసం వివాహాలకు వచ్చిన వారికి వంట చేసి పెట్టాలన్న కూడా ఎక్కడ ఎలాంటి వసతులు లేక అద్దె గదుల్లోనే వంటలు చేసుకుంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహానంది పుణ్యక్షేత్రంలో దాదాపు 70 వివాహాలు జరిగేటివి. మంచి ముహూర్తం ఉందంటే క్షేత్ర పరిసర ప్రాంతాలు వివాహ బంధువులతో పట్టేవి కావు. అలాంటిది నేడు ఏలాంటి సరైన వసతులు లేకపోవడంతో 10 సంఖ్యలోపు మాత్రమే వివాహాలు జరుగుతున్నాయి. వసతులు లేక మహానంది క్షేత్రానికి వివాహాలు చేసుకునేదానికి రావడం తక్కువైందని ప్రజలు విమర్శిస్తున్నారు. వివాహాలు చేసుకునేందుకు సరైన ఎలాంటి వసతులు లేకపోవడంతో తమదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా దేవస్థానం అధికారులు స్పందించి వివాహాలు చేసుకునేందుకు వసతులు కల్పించాలని కోరుతున్నారు.



## మాజీ ఏమ్మెల్యే రాచమల్లు పోలీసులకు మరియు పోస్టల్ శాఖకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

### - ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా






**ప్రొద్దుటూరు ఆగస్టు 13 పల్లె వెలుగు** పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో పోలీసుల వైఖరిని నిరసిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, అంతటితో ఆగకుండా రానున్న రోజులలో తిరిగి వైసిపి అధికారంలోకి వస్తే పోలీసులను అవే దుస్తులతో పోస్టుమాన్లుగా విధులు నిర్వహించవలసి వస్తుందని అనుచిత వ్యాఖ్యలు చేయటం పోస్టల్ శాఖను అవమానించే విధంగా ఉన్నాయని అభ్యంతరం తెలియచేసారు. పోస్టుమాన్లు వ ృత్తి రీత్యా ఎందులోనూ తక్కువ కాదని గుర్తు చేస్తూ, పోస్టుమాన్లకు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు ఇరాన్ బాషా. క్షమాపణలు చెప్పని యెడల వారి విజ్ఞతకే వదిలేస్తామని.. పోస్టల్ శాఖ మరియు ఉద్యోగులపైన వైకాపా వైఖరేంటో ఈ సంఘటనతో ప్రజలకు స్పష్టత వస్తుందని అన్నారు. పోస్ట్ మ్యాన్ లకు కష్టపడి చదువుకుంటే వచ్చిన ఉద్యోగాలు. అయినా వీరు సమాజంలో సమానం కాదా? పోస్టుమాన్లు లేకుంటే ఎలా ఉంటుందో ఉహించుకోగలరా? పోస్టుమాన్లు పోస్టల్ శాఖ చేసే పని సమాజ సేవ లాంటిది అని గుర్తు చేస్తూ, ఇలాంటి వారిని అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైకాపా నాయకులకు ప్రభుత్వంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా పోలీసులపైన దురుసుగా ప్రవర్తించడం, అనుచిత వ్యాఖ్యలు చేయటం పరిపాటిగా మారిందని, గత అయిదు సంవత్సరాల్లో జిల్లా వ్యాప్తంగా జరిగిన సంఘటనలే ఇందుకు నిదర్శనం అని గుర్తు చేశారు.

## 300 ట్రాక్టర్లతో కృతజ్ఞత ర్యాలీ నిర్వహించిన బెలగల్ రైతులు





**సి బెలగల్ పల్లె వెలుగు జూలై 13** రైతుల సంక్షేమం, అభివ ృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిన నేపథ్యంలో సి.బెళగల్ మండల కన్వీనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాక్టర్ల ర్యాలీ సందరరేగా రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ బుధువారం సి బెళగల్ మండలంలోని కస్తూర్బా గాంధీ స్కూల్ నుండి బెళగల్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వరకు ట్రాక్టర్లతో క ృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తొలుత ట్రాక్టర్ నడిపి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం జరిగిన రైతు సంబర సభలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ అన్న ఎన్‌టిఆర్ పార్టీ ఏర్పాటు చేసినప్పుడే ఆ పార్టీ జెండాలో రైతు, నాగలిని పెట్టి రైతు గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని గుర్తు చేశారు. అదేసూార్తితో నేడు చంద్రబాబునాయుడు సైతం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. సూపర్‌సిక్స్ హామీల్లో ఒకటి అయిన అన్నదాత సుఖీభవలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు, పిఎం కిసాన్ నుంచి రూ.2వేలు రైతులకు అందించారని తెలిపారు. దాదాపు 35,155 మంది రైతులకు 23 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ అయ్యింది అన్నారు రైతు పండించిన పొగాకు మిర్చి కొనుగోలు కేంద్రాల ద్వారా 48 గంటలలోనే కొనిపించి వారి ఖాతాల్లో డబ్బులు పడేవిధంగా చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సకాలంలో విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామన్నారు. నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకూ సాగునీరు అందించేందుకు క ృషి జరుగుతోందన్నారు. రైతాంగం టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు. కేడిసిసి బ్యాంక్ చైర్మన్ డి విష?వర్ధన్ రెడ్డి లి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మాట ప్రకారం రైతుల ఖాతాలోకి అన్నదాత సుఖీభవ నిధులు జమ చేశారు గత ఐదేళ్ల జగన్ పాలనలో రైతులు దగా పడ్డారు మద్దతు ధర ఇవ్వలేదు రైతులను ఆదుకోలేదు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఖరీఫ్ ధాన్యం మద్దతు ధర కల్పిస్తూ దాదాపు 64 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించి 24 గంటల్లో దాన్యం డబ్బులు చెల్లించిన ఘనత చంద్రబాబు అన్నారు నారా లోకేష్ కూటమి ప్రభుత్వం రాగానే మెగా డీఎస్సీ పరీక్ష నిర్వహించి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్నారు ఉచిత గ్యాస్ సిలిండర్లు మరియు తల్లికి వందనం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు పడ్డాయని ఇప్పుడు అన్నదాత సుఖీభవ పథకం అమలు కావడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండుగ వాతావరణం నెలకొంది సూపర్ సిక్స్ పథకం లో భాగంగా ఆగస్టు 15న శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు పథకా అమలు చేయబోతున్నారు పట్టణంలో రోడ్లకు మూడు కోట్ల రూపాయలు మంజూరైన సందరరేగా టెండర్లు వేసి పూర్తి చేశామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మండల కన్వీనర్లు మండగిరి చంద్రశేఖర్ బుర్ర వెంకటేష్ రామక ృషా?రెడ్డి సురేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్న తిమ్మప్ప అమర్ ఎంపీటీసీ ఈరన్న గౌడ్ ముందరంటి గోవిందు ధనుంజయ భీమన్న మరియు గ్రామాల నాయకులు కార్యకర్తలు అన్ని అనుబంధాల సంఘాల నాయకులు కూటమి నాయకులు పెద్ద ఎత్తున అన్నదాతలు పాల్గొన్నారు

## వర్షంలో ప్రజలఇబ్బందుల, సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తాం

### గుడిసె ఆది కృష్ణమ్మ



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు...** ఆదోని పట్టణంలోని వర్షంలో ప్రజలు ఇబ్బందులను సమస్యలను పరిష్కారం చేస్తానని టిడిపి నేత ఆది క ృష?మ్మ అన్నారు కల్లుబావి, వాల్మీకి నగర్, మాలపుర వీధిలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ టిడిపి ఇంచార్జ్ గుడిసె ఆది క ృష?మ్మ బుధవారం పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఇండ్లలోకి మురుగునీరు చేరి ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను ఆమె తన అనుచరులతో కలిసి పరామర్శించారు. కల్లుబావిలో పెద్ద డ్రైనేజీ వంక పక్కన నివసిస్తున్న ప్రజలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆమె ద ృష్టికి తీసుకువచ్చారు. ఆది క ృష?మ్మ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వర్షపు నీరు ఇళ్లలోకి రాకుండా రోడ్లు, డ్రైనేజీలు, నీటి కుళాయిల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతానని తెలిపారు. ఈ పర్యటనలో మాజీ ఎంపీపీ మురళి, మాజీ జడ్పిటిసి సభ్యులు రామ్ భీం నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు మల్లి, సిద్ధ, లక్ష్మన్న, జయరాం, ఆంజనేయులు సిద్ధ తదితరులు పాల్గొన్నారు.



## మట్టి మిద్దెల్లో ఎవరు ఉండదరాని నోటీసులు జారీ.

### గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అశ్విని కుమార్



**శిరివెళ్ళ:**–మండల కేంద్రంలోని స్థానిక రుద్రవరం సెంటర్ నందు మట్టి మిద్దెలతో ఇబ్బందులు పడకుండా ఖాళీ చేయాలని గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అశ్విని కుమార్ తెలియజేశారు.ప్రస్తుతం వర్షాకాలం కావడంతో మట్టి మిద్దె లు కూలిపోయే అవకాశం ఉండటంతో గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ద్వారా మట్టి మిద్దెల లో ఎవరూ ఉండరాదని నోటీసులు జారీ వేశారు. అనంతరం సిరివెళ్ల ఎస్ఐ, సీఐలు సంబంధిత పక్షాలకు కౌన్సెలింగ్ ఇవ్వడం ద్వారా ఇప్పుడు కురుస్తున్న భారీ వర్షాలకు మట్టి మిద్దెలు పడిపోయి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది కాబట్టి ఎవరు అందులో ఉండకూడదు అని తెలియజేశారు.

## అధిక వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తహసిల్దార్-జయశ్రీ.




**శిరివెళ్ళ :**–ప్రస్తుతం కురుస్తున్న వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ విజయశ్రీ పిలుపునిచ్చారు.నంద్యాల జిల్లాకు నేడు ఆరెంజ్, రేపు 14న ఎల్లో అలర్టులను వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో వర్షాలను ఎదుర్కొనేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండా లన్నారు.అధిక వర్షాల వల్ల ప్రమాదాలు జరగకుండా గ్రామ రెవెన్యూ అధికారులు, వీఆర్ఏ లు తళారులు అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు ప్రజలకు సూచించాలని తహసిల్దార్ ఆదేశించారు. మండల పరిధిలోని ఖాదర బాదర ,శిరివెళ్ల ,చెన్నూరు, ఇసుకపల్లె ,మహాదేవపురం, గుండంపాడు, తదితర గ్రామాలలో ఉన్నటువంటి వక్కిలేరు వాగుల వద్దకు మహిళలు, చిన్నారులు, ప్రజలు, వ ృద్ధులు వెళ్లకుండా అవగాహన కల్పించాలని సూచించారు. .బోయలకుంట్ల, గంగవరం, చెన్నూరు, శిరివెళ్ల తదితర గ్రామాలలోని చెరువు లు నీటితో నిండి ఉన్నాయని వాటి సమీపంలోకి వ్యవసాయ కూలీలు,పశువుల కాపరులు వెళ్లకుండా తగిన జాగ్రత్త వహించాలన్నారు. వాగులు మరియు తెలుగుగంగ, కేసీ కెనాల్ కాలువలు పొంగి పొర్లుతున్నందున నీటి ప్రమా దాలు తలెత్తే అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ అప్రమత్తంగా ఉండా లని, పురాతన నివాసాలు గాని మట్టి మిద్దెలు గాని ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా కూలిపోయే ప్రమాదం ఉంటే సురక్షిత నివాస ప్రాంతాలకు తరలి వెళ్లేలా ప్రోత్సహించాలని తాసిల్దార్ విజయశ్రీ ఆదేశించారు.

## ఘనంగా మాజీ గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు,,,,,



**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 13** నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామానికి చెందిన మాజీ గ్రామ అధ్యక్షులు యువ నాయకుడు ముగతి భార్గవ్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ముగతి సర్కిల్ లో బాణా సంచి కాల్చి భారీ కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు,అభిమానులు శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు,కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి క ృతజ్ఞతలు తెలిపారు.

## పొలంలోకి వెళ్లకుండా బెదిరిస్తున్నారని కేసునమోదు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం అబ్బీపురం గ్రామానికి చెందిన శరభారెడ్డి అనే వ్యక్తిపై నూనెపల్లెకు చెందిన హుస్సేన్ భార్య ముంతాజ్ బేగం పొలంలో సాగు చేసుకోవడానికి వెళ్లుతుండగా బెదిరించడంపై కేసు నమోదు చేసినట్లు మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. నంద్యాల పట్టణం నూనెపల్లెకు చెందిన హుస్సేన్ భార్య ముంతాజ్ బేగానికి ఆమె తండ్రి మిలిటరీలో పని చేస్తుండగా, మహానంది మండలం బుక్కాపురం గ్రామరెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 380/1ఏలో 2 ఎకరాల భూమిని సాగుకోసం ఇచ్చారన్నారు. అయితే శరభారెడ్డి పొలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించుకోవడంతో, బాధితులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు. కోర్టు ముంతాజ్ బేగానికి అనుకూలంగా తీర్పు రావడం జరిగిందని,సదరు మహిళ కోర్టు ఉత్తర్వులతో భూమిలో సాగు చేసుకోవడానికి వెళ్తుండగా శరభారరెడ్డి అడ్డుకొని బెదిరించారన్నారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ నామినేటెడ్ పదవీకి కమ్మరి పార్వతి నియామకం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఏపీలో నామినేటెడ్ పదవుల భర్తీ 31పదవులు భర్తీ చేస్తూ లిస్ట్ విడుదల చేసింది.ఇందులో ఓసి-6,బీసీ-17,ఎస్సి-4, ఎస్టీ-1,మైనార్టీ-2 పదవులను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా విధులు నిర్వహిస్తున్న కమ్మరి పార్వతికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివ ృద్ధి కార్పొరేషన్ పదవికి నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో నంద్యాల జిల్లా టీడీపీ శ్రేణులు,మహిళలు కమ్మరి పార్వతికి శుభాకాంక్షలు తెలియచేశారు. గతంలో వైసీపీ పాలనలో టీడీపీ శ్రేణులపై జరిగిన దాష్టికాలు,దుర్మార్గాలను మహిళా విభాగం ఆధ్వర్యంలో ఎదుర్కోవడంలో ఆమె చూపిన దైర్యం, నైపుణ్యం ఎనలేనిదని కొనియాడారు.ఒక మహిళగా నంద్యాల జిల్లాలో ఒక ఫ్యాక్షనిస్ట్ నాయకుడు చేసిన అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియచేయడం,వారిని చైతన్యం చేయడంలో ఆమె ప్రతిభ ప్రస్తుత రాజకీయాలకు ఆదర్శం అని చెప్పారు.కూటమి ప్రభుత్వంలో కమ్మరి పార్వతమ్మను గుర్తించి,గౌరవించడం టీడీపీ పార్టీకే దక్కిందని తెలిపారు.

## అమ్రాబాద్ లో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ:- అమ్రాబాద్ బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్



**అచ్చంపేట ఆగస్టు 13 (పల్లెవెలుగు దినపత్రిక)**అమ్రాబాద్ మండల కేంద్రంలో వర్షం వచ్చిన ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది భారతీయ జనతా పార్టీ అమ్రాబాద్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ గారు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా యాత్ర అనేది భారతదేశ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రజలలో దేశభక్తిని పెంపొందించుటకు భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టడం జరిగింది దీని ప్రధాన ఉద్దేశం ప్రతి భారతీయుడు లోపల దేశభక్తి పెంపొందించాలని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగర వెయ్యాలని దేశం కోసం పోరాటం చేసి అమరులైన వారి కుటుంబాలను మాజీ సైనికులను సన్మానించడం రాబోయే తరానికి మన స్వతంత్ర సమరంలో జరిగినటువంటి చరిత్రను వివరించి దేశం పట్ల గౌరవం పెరిగే విధంగా తీర్చిదిద్దాలని మన భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎలిజాల శరత్ లోకేష్ సాయి భరత్ గోపి మల్లేష్ శంకర్ అభిరామ్ అజయ్ చంద్రయ్య తదితరులు పాల్గొనడం జరిగింది



## హర్ ఘర్ తిరంగా యాత్రలో పాల్గొన్న అచ్చంపేట మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి



**అచ్చంపేట ఆగస్టు13 పల్లె వెలుగు దినపత్రిక** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు, ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా, మన దేశ సైనికుల పరాక్రమంపై గర్వంతో, ప్రతీ ఒక్కరం మన ఇళ్ళపై జాతీయ పతాకాన్ని ఎగురవేద్దాం, మన దేశభక్తిని చాటుకుందాం. భారత్ మాతాకి జై.. జయహో భారత్ అంటూ హోరెత్తిన దేశభక్తి నినాదాలు.. రెపరెపలాడిన మువ్వెన్నెల జెండాలు. ఆపరేషన్ సిందూర్ విజయోత్సవాన్ని పురస్కరించుకొని అచ్చంపేట మండలం లోని రంగాపూర్ గ్రామంలో జరిగిన తిరంగా ర్యాలీలకు . పిల్లలు, పెద్దలు, యువతీయువకులు.. రాజకీయ నాయకులు, కార్యకర్తలు.. మద్దతుగా తరలివచ్చారు. భారతీయ జనతా పార్టీ , ఆధ్వర్యంలో రంగాపుర్ గ్రామం లో తిరంగాయాత్రలు జరిగాయి ఈ కార్యక్రమంలో అచ్చంపేట సోషల్ మీడియా కన్వీనర్ గోవిందు అనిల్ కుమార్ , మరియు గ్రామ ప్రభుత్వ ఉపాధ్యాయ బృందం , బూత్ కమిటీ అద్యక్షులు సీతారాం , తిరుపతయ్య ,రమేష్ నాయక్ ,మల్లేష్ టక్యనాయక్ , లాలు నాయక్ దశరతం నాయక్ , తది తరులు పాల్గొనడం జరిగింది



## వర్షాలు కురుస్తున్న కారణాంగా విద్యార్థుల పట్ల ఉపాధ్యాయు లు అప్రమత్తంగా ఉండాలి. ఎం ఈ ఓ డిటి శంకర్ ప్రసాద్.



**శిరివెళ్ళ:- పల్లె వెలుగు** వర్షాలు కురుస్తున్న కారణంగా విద్యార్థులపట్ల, ఉపాధ్యాయు లు అప్రమత్తంగా ఉండాలని ఎంఈఓ డిటి శంకర్ ప్రసాద్ అన్నారు. రాష్ట్రవ్యాప్తం గా కురుస్తున్న వర్షాల కారణంగా విద్యార్థులు పాత బిల్డింగ్, వాగులు, వంకలు, బావుల వైపు వెళ్లకుండా విద్యార్థుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానోపా ధ్యాయ, ఉపాధ్యా యులకు ఎంఈఓ డి టి శంకర్ ప్రసాద్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల ఎగువ ప్రాంతాల నుండి లోతట్టు ప్రాంతాలకు వర్షపు నీరు ప్రవహించడం వల్ల చెరువులు,వాగులు, వంకలు, డ్రైనేజీలు పోంగి పోర్లె ప్రమా దం ఉందన్నారు. అలాగే ఈదురు గాలుల వల్ల, చెట్లు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగల పట్ల జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్తు వస్తువులకు దూరంగా ఉండే విధంగా విద్యార్థులకు పలు జాగ్రత్తలు పాటించాలని ఎంఈఓ డీ టీ శంకర్ ప్రసాద్ తెలియజేశారు.

## ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశానుసారం వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు





**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (పల్లె వెలుగు న్యూస్)** ఈరోజు ములుగు జిల్లా ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన మామిడి అశోక్ ముదిరాజు-వసంత దంపతుల కుమార్తె వాణి- స్వామి ముదిరాజుల వివాహం యం. ఆర్ ఫంక్షన్ హాల్ ఇంచర్లలో ఈరోజు జరగగా వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి. మరియు ములుగు జిల్లా మల్లంపల్లి మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ గారి కుమార్తె ఎంగేజ్మెంట్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు తాటి కృష?య్య మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది

## కర్రీ పఫ్ లో పాము



**జడ్చర్ల : ఆగస్టు13 (పల్లెవెలుగు దినపత్రిక).** పిల్లలు అడిగారని బేకరీకి వెళ్లి కరీపఫ్లు కొని తింటుండగా అందులో పాము పిల్ల బయట పడటంతో షాక్ తిన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని జౌకినగర్లో నివాసం ఉంటున్న శ్రీశైల అనే మహిళ తన పిల్లలు స్కూల్ వదిలాక ఇంటికి తీసుకెళుతున్న క్రమంలో పిల్లలు పఫ్ లు అడిగారు. దీంతో ఆ మహిళ జడ్చర్ల పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న శ్రీలక్ష్మి అయ్యంగారి బేకరీలో రెండు ఎగ్ పఫ్ లు, రెండు కర్రీ పఫ్ లు తీసుకొని ఇంటికి వెళ్లి పిల్లలతో కలిసి తింటుండగా.. కర్రీ పఫ్ ను తెరిచి చూడగా అందులో చిన్న పాము పిల్ల కనబడింది. దీంతో వారు భయాందోళనకు గురయ్యారు. అనంతరం ఆగ్రహంతో బేకరీ యజమానిని నిలదీయగా.. ఇలాంటి చిన్న చిన్న పొరపాట్లు జరగడం సహజమేనని, ఇలా చాలాసార్లు వస్తుంటాయని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ... ఆ మహిళ వద్ద నుండి పాము పిల్ల ఉన్న కర్రీ పఫ్ ను లాక్కునే ప్రయత్నం చేశాడు. దీంతో ఆ మహిళ అదే కర్రీ పఫ్ తీసుకొని జడ్చర్ల పోలీస్ స్టేషన్ కు చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు అనుకున్న పోలీసులు వెంటనే బేకరీ వద్దకు చేరుకొని, ఆహార పదార్థాలను పరిశీలించచారు. కేసు నమోదు చేసుకుని, ఫుడ్ ఇన్స్పెక్టర్ కు సమాచారం అందించారు. కాగా పఫ్ లో పాము బయటపడిందన్న వార్త తెలుసుకొని జడ్చర్ల పట్టణ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పట్టణంలోని చాలా బేకరీలో ఎలాంటి పరిశుభ్రత లేకుండా అపరిశుభ్రంగా ఉంటున్నాయని, ఇలాంటి బేకరీల పై ఫుడ్ అధికారుల నిఘా పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే సదరు బేకరిని శాశ్వతంగా మూసివేయాలని, యజమానిని కఠినంగా శిక్షించాలని కోరారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి నారాయణఖేడ్.సబ్ కలెక్టర్ ఉమా హారతి...

**పల్లె వెలుగు ఆగస్టు( 13)** నాగల్ గిద్ద మండలం పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఉమా హారతి రానున్న రెండు మూడు రోజుల పాటుభారీ వర్షాలు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి అన్నారు బుధవారం మండల పరిధిలోని చిన్న చిన్న చెరువులను పరిశీలించడంతోపాటుమున్యా నాయక్ తాండకు వెళ్లే రోడ్డును ఆమె పరిశీలించారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని ఆమె తెలిపారు ఆమె వెంట తాసిల్దార్ శివకృష? ఎంపీడీవో మహేశ్వర రావు. ఎంఈఓ మన్మధ కిషోర్ ఎస్ఐ రామకృష? తదితరులు ఉన్నారు.



## కిరాణం షాపు ను ఓపెనింగ్ చేసిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి.





**ములుగు జిల్లా ప్రతినిధి వెంకటాపూర్( రామప్ప) ఆగస్టు 13 (పల్లె వెలుగు న్యూస్)** ఈరోజు వెంకటాపూర్ మండలంలోని పాపయ్యపల్లి గ్రామానికి చెందిన పల్లెర్ల సతీష్ నూతన కిరాణం షాప్ ను రిబ్బన్ కట్ చేసి ఓపెనింగ్ చేసిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి, జిల్లా నాయకులు వేములపల్లి బిక్షపతి, ఆకుతోట చంద్రమౌళి, ఆరిఫ్ పాషా, అలిమియా, సంపత్ రావు, పల్లెర్ల యాకుబ్, గ్రామ అధ్యక్షుడు ఇజ్జగిరి గోపాల్, బండారి నరేష్, భూపెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు

## తాను మరణించిన..మరో ఆరుగురి జీవితాలకు వెలుగులు ప్రసాదించిన బండి కిరణ్ గౌడ్

### -రెండు కిడ్నీలు, గుండె, కాలేయం, ఊపిరితిత్తుల అవయువ దానం చేసిన బండి కిరణ్ గౌడ్





**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 13** తాను మరణించిన తన అవయవాల దానంతో మరో ఆరుగురి జీవితాల్లో వెలుగులు ప్రసాదించిన బండి కిరణ్ గౌడ్ ఏనాటికైనా చిరంజీవుడి లాగానే వర్ధిల్లుతాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఆకినపల్లి గ్రామానికి చెందిన చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు..మాజీ సర్పంచ్ బండి సుదర్శన్ గౌడ్-వజ్రమ్మ దంపతులు ఇద్దరు కుమారులు ఒక కుమార్తెకు జన్మనిచ్చినారు. అందులో పెద్ద కుమారుడు బండి కిరణ్ గౌడ్ వెటర్నరీ డాక్టర్ గా హైద్రాబాద్ లో పనిచేస్తున్నాడు. కూతురు నిర్మలకు వివాహం జరిగి హన్మకొండలో గృహిణిగా స్థిరపడింది. చిన్న కుమారుడు క్రాంతి లండన్ లో స్థిరపడ్డాడు. కాగా గత నెల జూలై 27న పెద్ద కుమారుడైన బండి కిరణ్ గౌడ్ హైద్రాబాదులో తాను నివాసం ఉంటున్న ఇంటి మెట్ల పైనుండి జారిపడి తలకు తీవ్ర గాయాలు కావడంతో..కుటుంబ సభ్యులు ఆయనను హైద్రాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా..వైద్యులు వైద్య పరీక్షలు చేసి బండి కిరణ్ గౌడ్ కోమాలోకి వెళ్లి బ్రెయిన్ డెడ్ అయ్యాడని తెలిపారు. వైద్యులు, జీవన్ దాస్ సభ్యుల సూచనల మేరకు పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులు తన కుమారుడి అవయవాలను మరో ఆరుగురికి దానం చేయడానికి అంగీకరించి గొప్ప మనసును చాటుకున్నారు. మరణించిన బండి కిరణ్ గౌడ్ 2 కిడ్నీలు, గుండె, కాలేయం, ఊపిరితిత్తులను మరో ఆరుగురికి దానం చేశారు. మరణించిన తన కుమారుడు ఆ ఆరుగురి జీవితాల్లో బతికే ఉంటాడని తల్లిదండ్రులు ఆ విధంగా ఆనందాన్ని వ్యక్తపరచడం వారి గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు

## జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

భారీ వర్షాలపై కలెక్టర్లతో మాట్లాడిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు రాష్ట్రంలో కురుస్తోన్న భారీ వర్షాలతో జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనలకు అనుగుణంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు, వరద ముంపు ప్రాంతాల్లో ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విపత్తుల నిర్వహణా శాఖ ఆయా జిల్లాల్లో ఇరిగేషన్, విద్యుత్, పంచాయితీరాజ్, రహదారులు, పోలీస్ విభాగాలను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. అసాధారణ వర్షాలు కురుస్తోన్న హనుమకొండ, వరంగల్ , జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి తదితర జిల్లాలపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. ప్రజలతో నేరుగా సంబంధం ఉండే రెవెన్యూ విభాగం నిరంతరం పని చేయాలని, జనజీవనానికి ఆటంకం లేకుండా చూడాలని అధికారులను మంత్రి గారు ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు ఎప్పటికప్పుడు వరంగల్, ఖమ్మం జిల్లాల పరిస్థితిని తెలుసుకుంటున్నారు. ఓ వైపు అధికారులను అప్రమత్తం చేస్తూ వారికి దిశా నిర్దేశం చేస్తున్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరక్కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాల నేపధ్యంలో ఆయా జిల్లాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ తగిన సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.




## పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు భరోసా కల్పించాలి



### ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్

**భూపాలపల్లి ఆగస్టు 13 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు భరోసా కల్పించే విధంగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం వార్షిక తనిఖీలో భాగంగా కొయ్యూరు పోలీసు స్టేషన్ ను ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బంది పనితీరును, వివిధ రకాల రికార్డ్స్ పరిశీలించడంతో పాటు, వివిధ ఫిర్యాదులపై చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, సమస్యత్మక గ్రామాల వివరాలు, ట్రబుల్ మాంగర్స్, వివరాలను ఎస్సై నరేష్ ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని భరోసా వారిలో కలిగించాలన్నారు. నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే పోలీసులు వేగంగా స్పందించాలని, రానున్న స్థానిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని, అలాగే అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి, పటిష్ట చర్యలు తీసుకోవాలనీ ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, సీఐ నాగార్జున రావు,ఎస్సైలు మహేంద్ర కుమార్, రజన్ కుమార్, సీసీ ఫసీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## తోటకూర వజ్రేష్ యాదవ్, భీమిడి జైపాల్ రెడ్డి వివాహ వేడుకల్లో సందడి

**మేడ్చల్, ఆగస్టు 13, పల్లె వెలుగు,ప్రతినిధి, బబికాంత్** మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి పలు వివాహ వేడుకలకు హాజరయ్యారు. నాయకులకు సంబంధించిన ఈ వివాహాలు ఘనంగా జరిగాయి. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ సర్పంచ్ కారంగుల శంకర గౌడ్ కుమార్తె మరియు మాజీ కార్పొరేటర్ నిహారిక-వెంకట్ గౌడ్ ల వివాహం ఈసీఐఎల్ లోని వర్ల కన్వెన్షన్ లో జరిగింది. అలాగే, మేడ్చల్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు వంగేటి ప్రభాకర్ రెడ్డి సోదరుడు వంగేటి బాల్ రెడ్డి కుమారుడు హేమంత్ రెడ్డి-అభిజ్ఞ రెడ్డిల వివాహం దేవరయంజాల్ లోని జెన్వి కన్వెన్షన్ లో జరిగింది. మరో వివాహ వేడుకలో, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి వజ్జల శేశాంత్ బాబాయి వజ్జల జగన్ కుమార్తె శిరీష-సాయిరాం ల వివాహం తూంకుంటలోని మొగుళ్ల వెంకట్ రెడ్డి గార్డెన్స్ లో జరిగింది. ఈ వేడుకలకు హాజరైన తోటకూర వజ్రేష్ యాదవ్ తో పాటు నియోజకవర్గ బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, ఇతర నాయకులు వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



# అన్ని శాఖల అధికారులు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్





**భూపాలపల్లి ఆగస్టు 13 పల్లె వెలుగు ప్రతినిధి:** క్షేత్ర స్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.జిల్లాకు వాతావరణ శాఖ సూచన మేరకు భారీ వర్ష సూచన వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో బుధవారం ఐడిఓసి కార్యాలయం నుండి ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి రెవెన్యూ, పంచాయతి రాజ్, ఇరిగేషన్, వైద్య, విద్యుత్తు, వ్యవసాయ, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులతో వీడియో కానారేన్స్ నిర్వహించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 72 గంటల పాటు భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్న సందరరేగా ప్రజలు బయటికి రాకుండా ఇంటిపట్టునే ఉండేలా గ్రామాలు, మున్సిపాలిటీలో టాం టాం వేయించాలి ఆదేశించారు. ఏ సమయంలో క్లౌడ్ బరెస్ట్ అయ్యే అవకాశం ఉందని అన్ని శాఖల అధికారులు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇబ్బందులు ఎదురైతే కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన 9030632608 కంట్రోల్ రూము నంబర్ కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. రానున్న 3 రోజులు వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భారీ వర్షాల సూచన మేరకు మంగళవారం ముఖ్యమంత్రి వీడియో కానారేన్స్ నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అన్ని శాఖల అధికారులు తప్పక పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ శాఖ అధికారులు, సిబ్బంది వారి పరిధిలో గల విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.కాజ్ వే లపై ప్రజలు ప్రయాణం చేయకుండా నిలుపుదల చేయాలని భారీ కేడింగ్, ట్రాక్టర్లు అడ్డు పెట్టాలని పోలీస్, రెవెన్యూ, పంచాయతి, ఆర్ అండ్ బి సిబ్బంది పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు అధికారులు, సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు విద్యుత్తు ప్రమాదాలు వాటిల్లకుండా సంబంధిత శాఖల అధికారులు రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. శిధిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వసతి, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.అన్ని సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులు పట్ల జాగ్రత్తగా ఉండాలని, బయటకు వెళ్లకుండా పర్యవేక్షణ చేయాలన్నారు.పొంగి పోర్లే వాగులు, చెరువులు, రిజర్వాయర్లు, నదుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రణ చేయాలని సూచించారు. వర్షాల వల్ల నీరు కలుషితమై దోమలు ప్రబలి సీజనల్ వ్యాధులు ప్రబల కుండ వైద్య సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రసవ సమయం దగ్గర ఉన్న గరిణీ లను, దీరెకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులను గుర్తించి ముందస్తుగా ఆసుపత్రిలో చేర్పించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖ అధికారులు వారి వారి సిబ్బంది సమావేశం ఏర్పాటు చేసి అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయాలన్నారు.మున్సిపల్, రెవెన్యూ డివిజన్ పరిధిలోని కాటారం సబ్ కలెక్టర్, ఆర్డిఓ కార్యాలయాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేస... ప్రజలకు కంట్రోల్ నెంబర్లు ఏర్పాటు చేయాలని వివరించారు.భారీ వర్షాలు వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందరరేలో వెంటనే కంట్రోల్ రూములకు సమాచారం అందించాలాని కలెక్టర్ తెలిపారు.జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, యంత్రాంగం సలహాలు, సూచినలు పాటించి యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. అనంతరం మండల వారిగా సంసిద్ధత వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ అకస్మాత్తుగా వర్షం వచ్చే అవకాశం ఉన్న ద ృష్ట్యా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 25మంది ఎన్ డిఆర్ ఎఫ్ సిబ్బంది సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎలాంటి సమస్యలు వచ్చిన ఎదుర్కొడానికి యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఇరిగేషన్, విద్యుత్తు, పంచాయతీరాజ్, వైద్య, మత్స్య శాఖ, అధికారులతో పాటు అన్ని మండలాల తహసిల్దారులు, ఎంపీడీఓలు, డివిజన్ అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో త్వరలో శివలింగం నవగ్రహ విగ్రహాలు ప్రతిష్ఠాపన

### ప్రతిష్ఠాపనకు ముందుకు వచ్చిన మొదటి దాత నగదు అందజేత



**భూపాలపల్లి ఆగస్టు 13 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో త్వరలో రానున్న కార్తీకమాసంలో ఆలయంలో నవగ్రహ శివలింగ విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాన్ని జరపనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు.ప్రతిష్టాపన కార్యక్రమానికి మొదటి విగ్రహ దాతగా బొజ్జ మంజుల సురేందర్ (టీచర్) దంపతులు ప్రతిష్టాపన కార్యక్రమానికి 20.000? రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులు కి అందజేయడం జరిగింది అదేవిధంగా తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ గణపురం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో రానున్న కార్తీకమాసంలో నవగ్రహ శివలింగ విగ్రహ ప్రతిష్టాపనకు ఒక్కొక్క విగ్రహానికి ఒక్కొక్క దాతను ఎంచుకొని వారి చేతుల మీదగా విగ్రహ ప్రతిష్టాపనను జరపాలని కమిటీ తీర్మానం చేసినట్లు తెలిపారు.

## అర్పణపల్లి వట్టివాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలి.

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు డిమాండ్.



**కేసముద్రం, ఆగస్టు 13 పల్లె వెలుగు** సిపిఎం కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అర్పణపల్లి, ఉప్పరపల్లి గ్రామాల మధ్యలో ఉన్న వట్టి వాగును సందర్శించారు. ఈ సందరరేగా కేసముద్రం సిపిఎం నిర్మాణ బాధ్యులు ఆకుల రాజు మాట్లాడుతూ అర్పణపల్లి గ్రామంలో వట్టి వాగుపై లో లెవెల్ వంతెన ఉండడం వల్ల వర్షాకాలం వరద ఉధ ృతి పెరిగితే కేసముద్రం గూడూరు మధ్య రాకపోకలకు లేక రవాణా వ్యవస్థ ఆగిపోయి, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గతంలో అధికారుల ద ృష్టికి తీసుకు వెళ్లడం వల్ల హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు మూడు కోట్ల రూపాయల నిధులు కేటాయించారు. కానీ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించలేదని, ఈ వర్షాకాలం ఉప్పరపల్లి, అర్పనపల్లి గ్రామాల రైతుల పొలాలు వరదలతో ఇసుక మేటపెట్టి, నష్టపోయి ఇబ్బందులు పడుతూ అసౌకర్యానికి గురవుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి టెండర్లను ఆహ్వానించి, బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉప్పరపల్లి, అర్పనపల్లి గ్రామాల రైతులు, ప్రజలతో ఆందోళన నిర్వహిస్తామని ఆకుల రాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న, మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకూబ్ రెడ్డి, చాగంటి కిషన్, మోడెం వెంకటేశ్వర్లు, కావటి నరసయ్య, నీరుటి జలంధర్, తాడబోయిన శ్రీశైలం, జల్లె జయరాజ్, అల్పుగొండ సావిత్ర, సోమారపు ఎల్లయ్య, జాటోత్ వెంకన్న, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బుగులోని శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర అభివృద్ధి చర్యలపై సమీక్ష





### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి ఆగస్టు 13 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు బుధవారం బుగులోని శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర అభివ ృద్ధి చర్యలపై సమీక్ష నిర్వహించారు. జాతర ప్రాంగణంలో అవసరమైన మౌలిక వసతులు, రహదారి సదుపాయాలు, త్రాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య ఏర్పాట్లపై అధికారులు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.భక్తులు ఎక్కువగా వచ్చేలా ప్రాచుర్యం కల్పనకు కోనేరు, బావి పునర్నిర్మాణం,మెట్లు వెడల్పు, వెళ్ళడానికి తిరిగి రావడానికి మెట్లు, మెట్లకు రైలింగ్ ఏర్పాటు, కల్యాణ మండపం నిర్మాణం,భక్తులు తల నీలాలు ఇవ్వడానికి కల్యాణ కట్ట, పైపు లైన్ల ద్వారా మంచినీటి సౌకర్యం, మౌలిక వసతులు కల్పనకు అవసరమైన అటవీశాఖ భూమిని కేటాయించాలని అటవీ శాఖ అధికారికి సూచించారు.అభివ ృద్ధి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. విశేష ప్రాధాన్యత ఉన్నఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివ ృద్ధి చేయడం ద్వారా అధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని, తద్వారా ఈ ప్రాంతం పర్యటకంగా అభివ ృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.అంతకు ముందు ప్రాంగణంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొక్కలు నాటారు.పచ్చదనం పెంపుదల ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, ఆర్ అండ్ బి,.పీఆర్ ఈఈ లు రమేష్, వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ధర్నా





**రంగారెడ్డి రాజేంద్రనగర్ (పల్లె వెలుగు ప్రతినిధి):** మండల కమిటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కమిషనర్ ముందు ధర్నా. ఈ ధర్నాకు సిఐటియు. కాటేదాన్ క్లస్టర్ కన్వీనర్ జాజాల రుద్రకుమార్ హాజరై ఆయన మాట్లాడుతూ కాటేదాన్ క్లస్టర్ పారిశ్రామిక ప్రాంతంలో సిఐటియు సర్వే అనంతరం విజయ్ నేహా లాంటి పరిశ్రమలు చాలా వరకు ఉన్నాయి వాటి వివరాలు రాతపూర్వకంగా వినతి పత్రంలో పొందుపరుస్తూ జిహెచ్ఎంసి కమిషనర్ గారి ద ృష్టికి తీసుకురావడం జరుగుతుంది పర్మిషన్ లేని. పరిశ్రమలపై మరియు పొల్యూషన్ బోర్డు పర్మిషన్ లేని పరిశ్రమలపై మరియు కార్మికుల సమస్యలపై సంబంధించిన పై అధికారులకు ఆఫీసులలో వినతిపత్రం రూపంలో సమస్య పరిష్కరించమని సిఐటియు నిరసనలు ధర్నాలు వినతిపత్రం రూపంలో ఇవ్వడం జరిగింది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు కాబట్టి జిహెచ్ఎంసి పరిధిలో ఉన్నటువంటి విఠౌట్ పర్మిషన్ పరిశ్రమలను వెంటనే మూసివేసే విధంగా చర్యలు తీసుకోవాలి. అందులో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని ఆయన డిమాండ్ చేశారు..జిహెచ్ఎంసి కమిషనర్ అందుబాటులో లేని కారణంగా. ఇన్వార్డులో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు కాటేదాన్ క్లస్టర్ కోశాధికారి పిసికే భాస్కర్. భవన నిర్మాణ కార్మిక సంఘం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి బి వెంకటయ్య. రాజు. స్వామి. తిరుమలేష్. సంతోష్ కుల్ల మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు

# ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే వర్షపు నీరు చేరిందని ఎమ్మెల్యే గండ్ర ఆగ్రహం





### జిల్లా ప్రధాన ఆసుపత్రిని పరిశీలించిన జీఎస్ఆర్

**భూపాలపల్లి ఆగస్టు 13 పల్లె వెలుగు ప్రతినిధి:** మంగళవారం కురిసిన భారీ వర్షానికి జిల్లా ప్రధాన ఆసుపత్రిలోని పలు వార్డులలోకి వరదనీరు చేరి రోగులు ఇబ్బంది పడిన ఘటనపై బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. వైద్యశాఖ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే వర్షపు నీరు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రి పై అంతస్తు నిర్మాణం జరుగుతున్న క్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా నిర్మాణం చేపట్టడం వలన వరద నీరు ఆసుపత్రి లోని వార్డులలో చేరడం జరిగిందని వెంటనే ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఇలాంటి ఘటనలు పునరావ ృతం కాకుండా జాగ్రత్తలు వహించాలని హెచ్చరించారు.అంతే కాకుండా గత ప్రభుత్వం హయాంలో ఆసుపత్రి నిర్మాణం జరిగిందని అప్పుడు ఆసుపత్రి నిర్మాణం తక్కువ ఎత్తులో నిర్మించడం, సరైన జాగ్రత్తలు తీసుకోకుండా సి.సీ నిర్మాణం చేపట్టారని అందువల్ల వరద నీరు ఆసుపత్రి ఆవరణలో చేరుతుందని తెలిపారు. త్వరలోనే ఆసుపత్రి ఆవరణలో గార్డెనింగ్ పనులు చేపట్టి సుందరంగా తీర్చిదిద్దుతామని రోగులు ఎవరు ఆందోళన చెందే అవసరం లేదని అన్నారు. ఆసుపత్రిని అన్ని విధాల అభివ ృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిన్ టెన్డెంట్ రాజేంద్ర ప్రసాద్, ఆర్.ఎం.ఓ దివ్య, టి జీఎంఐడిసి ఏ.ఈ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివ ృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి :

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### నీట మునిగిన ఇళ్లను,ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలన

**భూపాలపల్లి ఆగస్టు 13 పల్లె వెలుగు ప్రతినిధి**: గొల్ల బుద్దారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల అభివ ృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్రసత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం చికెన్ పల్లి గ్రామంలో నీట మునిగిన ఇళ్లను, గొల్ల బుద్దారం ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మంగళవారం. కురిసిన వర్షాలకు చికెన్ పల్లి గ్రామంలో ఇళు ృలోకి నీరు చేరిన కుటుంబాల సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక కేటగిరి క్రింద ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తామని తెలిపారు. రహదారిపై వరద నీరు చేరకుండా కల్వర్ట్ లు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారు లను ఆదేశించారు. పంట కాలువలు పిచ్చి మొక్కలతో ఇరుకుగుగా మారడం వల్ల నీరు వెళ్ళడానికి ఆటంకం కలుగుతుందని కాలువలు పరిశుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అనంతరం పాఠశాల పరిశీలించిన శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాఠశాలలో నీళ్లు నిలిచిన ప్రాంతాన్ని, ప్రహరిని, పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో వర్షపు నీరు చేరకుండా తీసుకోవాల్సిన చర్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పీఆర్ ఇంజనీరింగ్ అధికారు లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న వంట శాల నిర్మాణం పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సౌకర్యాలు కల్పనపై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందరరేగా విద్యార్థులు మంటమనిషి మా పట్ల దురుసుగా వ్యవహరిస్తుందని, మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించట్లేదని తెలుపగా తక్షణమే వంట మనుషులను తొలగించాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడటం పట్ల అభినందించారు. 400 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్య నభ్యసించడం, గత సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డిని, ఇతర ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, డీఈఓ రాజేందర్, తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఏపీలోని ఈ రెండు జిల్లాల్లో స్కూళ్లకు సెలవు!

**ఏపీలో కురుస్తున్న భారీ వర్షాలు**

**ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించిన ఎన్టీఆర్, గుంటూరు జిల్లా కలెక్టర్లు**

**భారీ వర్షాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి అనిత**

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీనితో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఈ నేపథ్యంలో గురువారం ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటిస్తూ కలెక్టర్లు ఉత్తర్వులు జారీ చేశారు. భారీ వర్షాల కారణంగా పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లు సూచించారు. చిన్న పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లవద్దని హెచ్చరించారు. మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.



# రైతులకు సేవలు అందించడమే పాలకవర్గ ముఖ్య లక్ష్యం.



రైతుల సంక్షేమమే ధ్యేయంగా మేము పని చేస్తాం.

- రైతుల సమస్యలను పరిష్కరించడంలో నేను ఎల్లప్పుడూ ముందు ఉంటాను.
- గత ఏడు సంవత్సరాలుగా పాలకవర్గం లేక ఇబ్బందులు ఎదుర్కొన్న మార్కెట్ కమిటి...

లైసెన్స్ లేని పత్తి కొనుగలుదార్లను నివారించి ప్రభుత్వంమే నేరుగా రైతులు దగ్గర కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం...

**- ములుగు మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న చైర్మన్ రేగ కళ్యాణి**



**ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 13( పల్లె వెలుగు )** ములుగు జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటి కార్యాలయంలో మార్కెట్ కమిటి కార్యదర్శి సోనియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి పాల్గొని ములుగు మార్కెటును అభివ ృద్ధి చేయడమే లక్ష్యంగా పాలకవర్గం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ సందర్భముగా కళ్యాణి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి మార్కెట్ కమిటి పాలకవర్గం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుంది అని, మార్కెట్ కమిటి సమస్యలపై ద ృష్టి సారించి మార్కెట్ అభివ ృద్ధికి బాటలు వేస్తామని అన్నారు. అలాగే రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గతంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలకు పరిష్కారం చూపుతామని అన్నారు. అలాగే లైసెన్స్ లేని పత్తి కొనుగోలు దారుల అక్రమాలను నివారించి, రైతుల దగ్గర నుండి ప్రభుత్వమే పత్తిని కొనుగోలు చేసే విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం అని హామీ ఇచ్చారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటి పాలకవర్గ సభ్యులు వైస్ చైర్మన్ సెద సారంగం, గోవిందరావుపేట మండల సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, రసపుత్ సీతారాంనాయక్, కొమరం బాలయ్య, లక్కీ వెంకన్న, ముక్తి రామస్వామి, చెర్ప పగడయ్య, పాలకుర్తి సమ్మయ్య, అర్రెం వెంకన్న, ఆలోత్ దేవ్ సింగ్, పెద్ది రాజ్ కుమార్, పోరిక ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలు ఆగమాగం..

## చెరువు పొంగిపొర్లి కొట్టకపోయిన వరిపంట



**ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 13 ( పల్లె వెలుగు )** ములుగు జిల్లా మంగపేట మండలంలోని రెండు రోజులుగా కుంభవ ృష్టిగా కురిసిన వర్షంతో కొత్తూరు మొట్లగూడెం పంచాయతీ పరిధిలోని తొండ్యాల లక్షీపురం నీలవాయికుంట చెరువు నిండి మత్తడి పొంగిపొర్లడంతో ఆయకట్టులోని కోమటిపల్లికి చెందిన రైతుల వరి పంట సుమారు వంద యకరాల్లో కొట్టుకొని పొవడంతో పాటు ఇసుక మేటలు వేసింది. కోమటిపల్లికి చెందిన కారుపోతుల నర్సయ్య, లోడె రమేష్, శ్యాందాసు, లోడె మహేష్, గుండగాని మహేష్, నరేష్, తొండ్యాలకు చెందిన మల్లేష్ పంటలు పూర్తిగా కొట్టుకొని పోయి పంట పనికిరాకుండా వంద యకరాల మేరకు ఇసుక మేటలతో నిండిపోయింది. రెండు రోజుల కుంభ వ ృష్టి వర్షంతో రెండు నెలలుగా ఏపుగా పెరిగిన అన్నదాతల నోటికాడి పంట నెలమట్టం కావడంతో ఆగమైనట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి పంట నష్టం అంచనా వేసి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య మంత్రి సీతక్కను వేడుకున్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

**- మత్తు పదార్థాలు ముట్టద్దు**

**- ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి బారగడి శ్రీనివాస్**

**ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 13( పల్లె వెలుగు )** ములుగు జిల్లారవాణా శాఖ జిల్లా అధికారి బారగాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిరోధక అవగాహన కార్యక్రమంను జిల్లా రవాణా శాఖ కార్యాలయం లో ఏర్పాటు చేయడం జరిగింది.రవాణా శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తు ను నాశనంచేసుకోవద్దని యువతకుసూచించారు. గంజాయి అలాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నా వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని జిల్లా రవాణా శాఖ అధికారి తెలిపినారు.సమావేశానికి హాజరైన వారందరితో నేను మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని,నేను డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతో పాటు ఏఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి క ృషి చేస్తానని,డ్రగ్స్అమ్మకం, కొనుగోలు,అక్రమ రవాణా, చేసే వ్యక్తులు సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగా స్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను,యువతతో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించినారు.కార్యక్రమంలో రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది,యువత,తదితరులు పాల్గొన్నారు.



## నేటిధాత్రి మీడియా చైర్మన్ కట్టా రాఘవేంద్రరావుతో ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ప్రత్యేక భేటీ

**ఎన్ హెచ్ ఆర్ సి. సంస్థ బలోపేతంపై హర్షం వ్యక్తం చేసిన కట్టా**

**ప్రజల భాగస్వామ్యంతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని వెల్లడి**



**బంజారా హిల్స్ ( పల్లె వెలుగు): ఆగస్టు 13** :ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ప్రజా వేదికను నిర్మించి భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి బలమైన లీగల్ ప్రొసీజర్, ప్రోటోకాల్ సిస్టంతో ముందుకెళ్లడం హర్షనీయమని నేటిదాత్రి మీడియా గ్రూప్స్ చైర్మన్, ఎన్ హెచ్ ఆర్ సి సలహాదారులు కట్టా రాఘవేంద్రరావు అన్నారు. ప్రముఖ సామాజిక ఉద్యమకారులు, జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, తన మిత్రుడు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యను తమ ప్రధాన కార్యాలయంకు ఆహ్వానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అన్యాయం, అక్రమాలపై డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) బలమైన ప్రజావేదికగా రూపుదిద్దుకోవడం అభినందనీయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనేక ఒడిదొడుకులు ఎదుర్కొంటూ దేశవ్యాప్తంగా మరియు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక ఉద్యమకారులను, మేధావులను, విద్యావంతులను ఏకతాటిపై తీసుకువస్తూ ప్రజా సమస్యలపై తన రాతల ద్వారా, మాటల ద్వారా రాష్ట్ర ప్రజలను, దేశ ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యం చేస్తూ పేద ప్రజల పక్షాన నిలబడే ప్రశ్నించేగొంతుక డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యను కట్టా రాఘవేందర్ రావుతో పాటు నేటిదాత్రి మీడియా గ్రూపు మేనేజింగ్ డైరెక్టర్ కట్టా శివసుబ్రహ్మణ్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఇంజన్ సాంబశివరావు, వరంగల్ సోషల్ మీడియా కన్వీనర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు విశ్వనాథరావు, ఎన్ హెచ్ ఆర్ సి. సలహదారులు దొంతి విజేందర్ రెడ్డి తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దొంతి విజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎన్హెచ్ ఆర్ సి చేస్తున్న క ృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్కే ప్రసాద్, హైదరాబాద్ జిల్లా నాయకులు సిద్దు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు నాగార్జునరావు, సామాజిక ఉద్యమకారులు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి-ములుగు జాతీయ రహదారి మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలి





**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 13 పల్లె వెలుగు** మల్లంపల్లి నుండి ములుగు జాతీయ రహదారి మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఇటీవలి భారీ వర్షాప్రభావంతో జాతీయ రహదారి–163 పై మల్లంపల్లి మరియు జాకారం మధ్య ఉన్న ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్పై పాత వంతెన దెబ్బతింది. దీంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితిని ద ృష్టిలో ఉంచుకుని నేషనల్ హైవే అధికారులు తాత్కాలిక వంతెన నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించి రెండు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.తాత్కాలిక వంతెన పూర్తయ్యే వరకు డైవర్షన్ మార్గాలుతాత్కాలిక వంతెన పనులు పూర్తయ్యే వరకు మల్లంపల్లి%--%ములుగు మార్గంలో వాహన రాకపోకలు క్రింది విధంగామళ్లించబడతాయి. ప్రయాణికులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి సూచించిన మార్గాలను అనుసరించాలి.

1. వరంగల్ ? ములుగు (భారీ వాహనాలు)

వెళ్లే దారి: గూడెప్పాడు ? పరకాల ? రేగొండ ? జంగాలపల్లితిరుగు దారి: జంగాలపల్లి ? రేగొండ ? పరకాల ? గూడెప్పాడు 2. వరంగల్ ? ములుగు/ఏటూరునాగారం ( ఆర్టీసీ బస్సులు, కార్లు, టూ వీలర్లు) వెళ్లే దారి: మల్లంపల్లి ? శ్రీనగర్ ? పందికుంట ? ములుగు తిరుగు దారి: జాకారం ? అబ్బాపూర్ ? గోరుకొత్తపల్లి ? వరంగల్ 3. నర్సంపేట ? ములుగు ( ఆర్టీసీ బస్సులు, కార్లు) వెళ్లే దారి: మల్లంపల్లి ? శ్రీనగర్ ? పందికుంట తిరుగు దారి: పందికుంట ? శ్రీనగర్ ? మల్లంపల్లి

4. నరంపేట ? ములుగు (భారీ వాహనాలు) వెళ్లే దారి: వరంగల్ ? గూడెప్పాడు ? పరకాల ? రేగొండ జంగాలపల్లితిరుగు దారి: జంగాలపల్లి ? రేగొండ ? పరకాల ? గూడెప్పాడు ? వరంగల్ ఆర్టిసి ప్రయాణికుల సౌకర్యం ఆర్టీసీ బస్సులు మల్లంపల్లి ? శ్రీనగర్ ? పందికుంట గ్రామాల ద్వారా మళ్లించబడతాయి. ఈ మార్గంలో భారీ వాహనాలకు అనుమతి లేదు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు: డి.ఎన్.హెచ్. కిరణ్ కుమార్ తదితరులు.







## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**నారాయణఖేడ్.సబ్ కలెక్టర్ ఉమా హారతి...**

**పల్లె వెలుగు ఆగస్టు( 13)** నాగల్ గిద్ద మండలం పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఉమా హారతి రానున్న రెండు మూడు రోజుల పాటుభారీ వర్షాలు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి అన్నారు బుధవారం మండల పరిధిలోని చిన్న చిన్న చెరువులను పరిశీలించడంతోపాటుమున్యా నాయక్ తాండకు వెళ్లే రోడ్డును ఆమె పరిశీలించారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని ఆమె తెలిపారు ఆమె వెంట తాసిల్దార్ శివక ృష? ఎంపీడీవో మహేశ్వర రావు. ఎంఈఓ మన్మధ కిషోర్ ఎస్ఐ రామక ృష? ఉన్నారు.



# అర్పణపల్లి వట్టివాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలి.

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు డిమాండ్.

**కేసముద్రం, ఆగస్టు 13 పల్లె వెలుగు** సిపిఎం కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అర్పణపల్లి, ఉప్పరపల్లి గ్రామాల మధ్యలో ఉన్న వట్టి వాగును సందర్శించారు. ఈ సందరరేగా కేసముద్రం సిపిఎం నిర్మాణ బాధ్యులు ఆకుల రాజు మాట్లాడుతూ అర్పణపల్లి గ్రామంలో వట్టి వాగుపై లో లెవెల్ వంతెన ఉండడం వల్ల వర్షాకాలం వరద ఉధ ృతి పెరిగితే కేసముద్రం గూడూరు మధ్య రాకపోకలకు లేక రవాణా వ్యవస్థ ఆగిపోయి, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గతంలో అధికారుల ద ృష్టికి తీసుకు వెళ్లడం వల్ల హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు మూడు కోట్ల రూపాయల నిధులు కేటాయించారు. కానీ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించలేదని, ఈ వర్షాకాలం ఉప్పరపల్లి, అర్పనపల్లి గ్రామాల రైతుల పొలాలు వరదలతో ఇసుక మేటపెట్టి, నష్టపోయి ఇబ్బందులు పడుతూ అసౌకర్యానికి గురవుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి టెండర్లను ఆహ్వానించి, బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉప్పరపల్లి, అర్పనపల్లి గ్రామాల రైతులు, ప్రజలతో ఆందోళన నిర్వహిస్తామని ఆకుల రాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న, మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకూబ్ రెడ్డి, చాగంటి కిషన్, మోడెం వెంకటేశ్వర్లు, కావటి నరసయ్య, నీరుటి జలంధర్, తాడబోయిన శ్రీశైలం, జల్లె జయరాజ్, అల్పుగొండ సావిత్ర, సోమారపు ఎల్లయ్య, జాటోత్ వెంకన్న, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# పొలంలోనికి వెళ్లకుండా అడ్డుకున్నందుకు కేసు నమోదు



**మహానంది ఆగస్టు 13 ) పల్లె వెలుగు ౦ాథూథూథూథ:-** పొలం లోనికి వెళ్లకుండా అడ్డుకున్నందుకు కేసు నమోదు చేసినట్లు మహానంది ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి బుధవారం పేర్కొన్నారు.మండలంలోని అబ్బీపురం గ్రామానికి చెందిన శరభారెడ్డి అనే వ్యక్తి ఆయన అనుచరులు నంద్యాల నూనెపల్లికు చెందిన షేక్ ముంతాజ్ బేగం అనే మహిళకు చెందిన బుక్కాపురం రెవెన్యూ పరిధిలోని 380 / 1ఎ పొలంలోనికి వెళ్లకుండా అడ్డుకున్నారన్న ఫిర్యాదు మేరకు శరభ రెడ్డి అతని అనుచరులపై కేసు నమోదు చేశామన్నారు.ఫిర్యాదు చేసిన మహిళ తండ్రి ఆర్మీ ఉద్యోగి కావడంతో అతనికి సదరు సర్వేనెంబర్ నందు 2 ఎకరాల భూమి నీ ప్రభుత్వం కేటాయించిందని తద్వారా ద్వారా ఆమెకు ఆ ఆస్తి సంక్రమించిందని ఎస్సై తెలిపారు.సదరు ఆస్తి విషయంలో ఫిర్యాది అయిన షేక్ ముంతాజ్ బేగంకు చెందిన ఆస్తిని శరభారెడ్డి దౌర్జన్యంగా ,అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని కోర్టులో కేసు వేయగా న్యాయస్థానం ఫిర్యాది అయిన ముంతాజ్ బేగం కు అనుకూలంగా తీర్పునిచ్చిందన్నారు.అందులో భాగంగానే సదరు మహిళ పొలంలోనికి వెళ్లి స్వాధీనానికి ప్రయత్నించగా శరభ రెడ్డి అతని అనుచరులు అడ్డుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు.అడ్డుకున్న సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## పేరూరులో శ్రీ సరస్వతీ దేవి విగ్రహ ఆవిష్కరణ.

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎం.ఎల్.ఎ.డాక్టర్ తెల్లం వెంకటరావు.





**ములుగు జిల్లా బ్యూరో ఆగస్టు 13 ( పల్లె వెలుగు )** ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల లో, బుదవారం ఏర్పాటు చేసిన శ్రీ సరస్వతీ దేవి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో, ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. ఆశ్రమ బాలుర పాఠశాల నందు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సరస్వతీ దేవి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని, ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ను పట్టు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి దేవి విగ్రహ దాతలు, పాఠశాల ఉపాధ్యాయ బ ృందం, గ్రామస్తులు మండల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి.



**కేసముద్రం, ఆగస్ట్ 13 పల్లె వెలుగు :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20 నుంచి 22 వరకు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని గాజుల రామారంలో జరుగునున్నాయని, ఈ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ అన్నారు. బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రాష్ట్ర మహాసభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ రాష్ట్ర మహాసభల్లో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి, కేంద్రం నుంచి బిజెపి సర్కార్ ను గద్దె దించేందుకు భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తారని మండల కన్వీనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మంద భాస్కర్, కాసు సాయి చరణ్, ఎస్.కె ఇమామ్, మడత నారాయణ, భూక్య శ్రీనివాస్, దల్వాయి కిషన్ రావు పాల్గొన్నారు.

## వార్ 2 సినిమా రిలీజ్ సందర్భంగా ఎన్టీఆర్ అభిమానులు భారీ ర్యాలీ.



**నందికొట్కూరు ఆగస్టు 13( పల్లె వెలుగు** జూనియర్ ఎన్టీఆర్ మరియు హ ృతిక్ రోషన్ నటించిన వార్ 2 సినిమా రిలీజ్ కానున్న నేపథ్యంలో బుధవారం నందికొట్క పట్టణంలో జూనియర్ ఎన్టీఆర్ సేవా సమితి తాలూకా ఇన్చార్జి ఎంఎం భాష, హరి, ఆర్.ఎం.పి డాక్టర్ రమణ, డాక్టర్ కుమార్, బుజ్జి, మధు, కాజా, లడ్డు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటాలతో వర్షం సైతం లెక్కచేయకుండా తమ అభిమానాన్ని చాటుకుంటూ అభిమానులు భారీ ర్యాలీ చేపట్టారు. పట్టణంలో ప్రధాన రహదారుల వెంట తిరుగుతూ జై జూనియర్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేస్తూ అభిమానులు ఆనందోత్సాహాలతో ర్యాలీ చేపట్టారు. వార్ 2 సినిమా పెద్ద ఎత్తున విజయవంతం కావాలని అభిమానులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మరియు పట్టణ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు భారీగా పాల్గొన్నారు

## వేం చారిట్రబుల్ ట్రస్టు ద్వారా డప్పులు, టీషర్టు పంపిణీ.




**కేసముద్రం, ఆగస్ట్ 13 పల్లె వెలుగు ):** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి ఎస్సీ కాలనీలో బుధవారం వేం చారిట్రబుల్ ట్రస్టు సహకారంతో గ్రామంలోని కళాకారులకు డప్పులు, టీ షర్టులను ధన్నసరి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కొండ సురేష్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంఘం అధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ యాదగిరి, లింగాల సుమన్, కొండ పాపారావు, నర్ర అశోక్, కోసాని శ్రీధర్, అజీత్ రెడ్డి, శంకర్, లింగం, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కొండేటి దీపక్, మహిపాల్ రెడ్డి, కాశబోయిన సంపత్, లింగాల ఐలయ్య, లింగాల కొమురయ్య, వెంకటయ్య, నర్సయ్య, రవీందర్ బాబు, సూరయ్య, రవి, కొమురయ్య, చిన్న వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వివిధ వేదికలపై నూతన వధూవరులను ఆశీర్వదించిన సమ్మి గౌడ్.




**కేసముద్రం, ఆగస్టు 13( పల్లె వెలుగు ):** బుధవారం వివిధ వేదికలపై జరిగిన వివాహ వేడుకలకు హాజరైన సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. హైదరాబాద్ లోని రాధిక థియేటర్ ఎదురు రోడ్డు సాకేత్ కాప్రా లోని వోర్ల కన్వెన్షన్ లో 10 టీవీ కార్యాలయ సభ్యులు పులి రమేష్ గౌడ్- స్వరూప దంపతుల కుమార్తె శ్రీహారిక-అఖిల్ సాయి, నర్సింహులపేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కేసముద్రం మండల వివోఏ సంఘం అధ్యక్షురాలు తీగల సునీత-శ్రీనివాస్ ల కుమార్తె మనస్విని-ప్రశాంత్ గౌడ్ లతో జరిగిన వివాహ మహోత్సవ వేడుకలకు గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను బహుకరించారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 13 . పల్లె వెలుగు ):** పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల టిడిపి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు లక్ష 53 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి ఫరూక్ చేతుల మీదుగా గోస్పాడు మండలం దేవగుంట్ల గ్రామానికి చెందిన పవన్ కుమార్ కు 1,25,000 , నెహ్రూ నగర్ గ్రామానికి చెందిన పుల్లా రెడ్డి కి 28,000 రూపాయలు బాధ్యత కుటుంబానికి అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇల్లు ముగ్గు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు.



**కేసముద్రం, ఆగస్టు 13 పల్లె వెలుగు :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా బుధవారం మహమూద్ పట్నం గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు నక్క కవిత శ్రీరామ్ వారి ఇంటికి ముగ్గుపోయు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మిట్టగడుపుల యాకూబ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దుల వెంకటమల్లు, బద్దుల తిరుపతి, తొగరి తిరుపతి, కాసోజు యాదగిరి, పోలు శ్రీనివాస్, మందుల ముత్తయ్య, మందుల వీరస్వామి, ఏశబోయిన వెంకన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సిలువేరు లింగయ్య, మాజీ ఎంపీటీసీ ముంజాల శ్రీనివాస్, గుండెపురి వెంకన్న, తొగరి నవీన్, దేశబోయిన అనిల్, ఏశబోయిన సంపత్, కాసోజు విజయ్, నాగెల్లి రాజు, మాంకాళి వెంకన్న, మందుల అమర్నాథ్, అధికారులు, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

## కళాకారులకు డప్పుల పంపిణీ చేసిన సింగిల్ విండో డైరెక్టర్.

**కేసముద్రం, ఆగస్ట్ 13 పల్లె వెలుగు** కేసముద్రం మున్సిపాలిటీ పరిధి ధన్నసరి గ్రామ పరిధిలో ఉన్న కళాకారులకు కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థంగా పిఎసిఎస్ దినసరి డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి డప్పులను స్థానిక బిఆర్ఎస్ నాయకుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు యాకుబ్ రెడ్డి, ఎడ్ల రవీందర్ రెడ్డి, కొండ శ్రీను, యూత్ నాయకులు సిరికొండ శ్రీకాంత్, ప్రశాంత్ రెడ్డి సోమా రాజేష్, కళాకారుల బ ృందం తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల వల్ల 14వ తేదీ జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థలకు సెలవు: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం:చీఫ్ బ్యూరో ఆగస్టు 13, పల్లె వెలుగు .** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా రేపు 14వ తేదీ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడనున్న కారణంగా రానున్న 48 గంటల్లో ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా తీరాల మీదుగా కదిలే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో నేడు, రేపు జిల్లాలో పలుచోట్ల అతిభారీ వర్షాలు కురువనున్నాయి. దీనిని ద ృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, అంగన్వాడి సెంటర్స్, పాఠశాలలు, కళాశాలలకు రేపు 14వ తేదీ గురువారం సెలవును ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా యంత్రాంగం ఆదేశాలను ప్రైవేటు విద్యాసంస్థలు తప్పకుండా పాటించాలని, లేనిపక్షంలో చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. ..

## శ్రీకృష్ణ జయంతి వేడుకలకు మంత్రి ఫరూక్ కు ఆహ్వానం





**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 13 . పల్లె వెలుగు ):** నంద్యాల స్థానిక పద్మావతి నగర్ లో ఉన్న శ్రీక ృష? దేవాలయం నందు శ్రీ క ృష? భగవాన్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆగస్టు 16వ తేదీ శనివారం నిర్వహించే శ్రీ క ృష? జయంతి వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని శ్రీక ృష? భగవాన్ సేవా సమితి వారు ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో చంద్రుడు , పార్థసారథి , మెట్ల శ్రీనివాసరావు , ప ృథ్విరాజ్ యాదవ్ , హరి , ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్**
**08816 299181 ఏర్పాటు**
**అధికారులంతా ప్రధాన కేంద్రాల్లోనే ఉండాలి సెలవులు రద్దు**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

**భీమవరంచీఫ్ బ్యూరో: ఆగస్టు 13, పల్లె వెలుగు** రానున్న 5 రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో అధికార యంత్రాంగమంతా అప్రమతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులంతా వారి ప్రధాన కేంద్రాల్లోనే ఉండాలని, ఏ ఒక్కరికి సెలవులు మంజూరు చేయడం జరగదని స్పష్టం చేసారు. నరసాపురం, మొగల్తూరు, ఆచంట మండలాల్లో అధికారులు ఎక్కువ ద ృష్టి పెట్టాలని, మత్స్యకారులు వేటకు వెళ్ళకుండా చూడాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎటువంటి ప్రాణ, ధన నష్టం జరగకుండా చూడాలని సూచించారు. ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులు పైప్ లైన్ల ను తనిఖీ చేయాలనీ, మంచినీటి పైప్ లు ఉన్న చోట డ్రైనేజి పైప్ లు లేకుండా చూడాలని, ప్రజలకు సురక్షిత తాగు నీరందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అత్యవసర మందులు, క్లోరిన్, బ్లీచింగ్ తదితర సామాగ్రి తో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పారిశుధ్యం బాగుండాలని, ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చూడాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు, ఇరిగేషన్ అధికారులు వర్షాలు తగ్గే వరకు జాగ్రత్తగా ఉండాలని క్షేత్ర స్థాయి పర్యవేక్షణలు చేస్తూ ఏదైనా సంఘటన జరిగితే వెంటనే చర్యలు తీసుకునేలా ఉండాలని తెలిపారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ 08816 299181 ఏర్పాటు చేయడం జరిగిందని, 24/7 డ్యూటీ లో



సిబ్బంది ఉంటారని, అత్యవసర సేవల కోసం ప్రజలు, అధికారులు కాల్ చేయాలని తెలిపారు.

# లోకేశ్ నియోజకవర్గంలో సందడి చేసిన నారా బ్రాహ్మణి...

**చేనేత చీరల సరికొత్త డిజైన్లను ఆసక్తిగా పరిశీలించిన బ్రాహ్మణి**
**కాజలోని కుట్టు శిక్షణా కేంద్రంలో మహిళలతో ముచ్చట్లు**
**చిన్నారుల పార్కును సందర్శించి సరదాగా ఉయ్యాల ఊగిన వైనం**
**లోకేశ్ ఏర్పాటు చేసిన ఉచిత బస్సు సౌకర్యంపై భక్తుల నుంచి ఆరా**

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అర్ధాంగి నారా బ్రాహ్మణి నేడు మంగళగిరి నియోజకవర్గంలో మంగళవారం విస్త ృతంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పలు అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆమె స్వయంగా పరిశీలించి, స్థానికులతో మమేకమయ్యారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె నియోజకవర్గంలోని పలు ప్రాంతాలను సందర్శించారు.ముందుగా, మంగళగిరి చేనేత వస్త్రాలకు ఉన్న ప్రత్యేకతను ద ృష్టిలో ఉంచుకుని, అక్కడి కార్మికులు రూపొందించిన సరికొత్త డిజైన్లను ఆమె ఆసక్తిగా తిలకించారు. చేనేత కళాకారుల నైపుణ్యాన్ని అభినందించారు. అనంతరం కాజలో ఏర్పాటు చేసిన స్త్రీ శక్తి కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ శిక్షణ పొందుతున్న మహిళలతో బ్రాహ్మణి ముచ్చటించి, వారి అనుభవాలను, శిక్షణ ద్వారా పొందుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత, నియోజకవర్గంలో చిన్నారుల కోసం నూతనంగా నిర్మించిన పార్కును బ్రాహ్మణి సందర్శించారు. అక్కడి ఆహ్లాదకరమైన వాతావరణంలో, పిల్లలతో కలిసి సరదాగా గడిపారు. ఈ సందరరేగా పార్కులోని ఉయ్యాలపై ఆమె సరదాగా ఊగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం, శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మంత్రి నారా లోకేశ్ ఏర్పాటు చేసిన ఉచిత బస్సు సేవలను బ్రాహ్మణి పరిశీలించారు. బస్సులో ప్రయాణిస్తున్న భక్తులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. బస్సు సర్వీసు వల్ల తమకు ప్రయాణం సులభతరం అయిందని, ఎలాంటి ఇబ్బందులు లేవని భక్తులు ఆమెకు వివరించారు. ఈ పర్యటన ద్వారా నియోజకవర్గంలో అమలవుతున్న కార్యక్రమాల పురోగతిని ఆమె సమీక్షించారు.

# జిల్లాలో భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి

**లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి**
**జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో టోల్ ఫ్రీ నంబర్స్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**
**ఏలూరు కలెక్టరేట్లో టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 1800 233 1077 మరియు 9491041419 తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**
**విద్యుత్ శాఖ కంట్రోల్ రూమ్ నెంబర్ ఏలూరు: 9440902926, జంగారెడ్డిగూడెం**
**డివిజన్: 9491030712**
**అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలీకాన్ఫరెన్స్**

**ఏలూరుచీఫ్ బ్యూరో, ఆగస్టు, 13 : పల్లె వెలుగు** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పరిస్థితిని అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల ద ృష్ట్యా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఏలూరుతో పాటు డివిజనల్ స్థాయిలో 24 గంటలపాటు పనిచేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ 1800 233 1077 టోల్ ఫ్రీ నెంబర్ తో మరియు 9491041419 తో ఏర్పాటుచేయడం జరిగిందని, ఈ కంట్రోల్ రూమ్ లో విద్యుత్, వైద్య ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న 108 వాహనాల జాబితా, డ్రైవర్ల ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్ఓ ని కలెక్టర్ ఆదేశించారు. పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని, గంటకి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని, ఈ ద ృష్ట్యా ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు. పిడుగులతో కూడిన వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇప్పటి నుంచే రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా రెవిన్యూ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. . ప్రతి మండలం ప్రధాన కేంద్రంలో, డివిజన్ ప్రధాన కేంద్రాలలో రెవెన్యూ సిబ్బంది 24%ఇ%7 అందుబాటులో ఉండాలని తెలిపారు, పక ృతి వైపరీత్యాల వల్ల ఎలాంటి నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండి ముందస్తుగానే పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకురావాలన్నారు. తమ్మిలేరు, బుడమేరు, ఏలూరు కాలువ ఉధ ృతంగా ప్రమాద పరిస్థితిలో ప్రవహించే అవకాశం ఉన్న ద ృష్ట్యా, ఆకస్మిక వరదల సమాచారాన్ని కింద ప్రాంతాల ప్రజలకు తెలియజేస్తూ అప్రమత్తం చేయాలన్నారు. , కొల్లేరులోని ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాలను గుర్తించి అందుకు తగిన విధంగా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం గిరిజన



ప్రాంతాలలో కొండవాగులు పొంగి ప్రవహించే అవకాశం ఉన్న ద ృష్ట్యా ఆ ప్రాంతాలలో ప్రజలు దాటకుండా అధికారులు సిబ్బందితో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి, గట్టి నిఘా పెట్టాలన్నారు. బలహీనంగా ఉన్న నదులు, చెరువులు, కాల్వ గట్లను పరిశీలించి వాటిని ఇసుక బస్తాలతో పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నదీ పరివాహక ప్రాంతాలు, చెరువులలో స్నానాలు, చేపల వేటకు ఎవరూ వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి, గట్టి నిఘా పెట్టాలన్నారు. శనివారం నుండి ఉప్పుటేరు పై ఆక్రమణలు తొలగించేందుకు ఇరిగేషన్, రెవిన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. భారీ వర్షాల ద ృష్ట్యా వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించి ముఖ్యంగా ఉద్యాన, తదితర పంటల ప్లాంటేషన్లు జరగకుండా రైతులకు అవగాహన పరచాలన్నారు. వర్షాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు రైతులకు తక్షణ సమాచారం ఇవ్వాలన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో బుధవారం ఉదయం పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది గురువారం నాటికి పశ్చిమ వాయవ్యంగా పయనించి తీవ్ర అల్పపీడనంగా బలపడుతుంది. శుక్రవారం నాటికి వాయుగుండంగా బలపడుతుందని కొన్ని వాతావరణ మోడల్స్ అంచనా వేశాయి. అల్పపీడనం ప్రభావంతో బుధవారం కోస్తా, రాయలసీమల్లో అనేకచోట్ల వర్షాలు, అక్కడక్కడా భారీవర్షాలు కురిశాయి. అల్పపీడనం కోస్తాకు ఆనుకుని(విశాఖపట్నం నుంచి పశ్చిమ గోదావరి జిల్లా వరకు) బంగాళాఖాతంలో కొనసాగుతున్నందున ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు, క ృషా?, ఎన్టీఆర్ జిల్లాల్లో అతిభారీ, కొన్నిచోట్ల అసాధారణ వర్షాలు, పశ్చిమగోదావరి, ఏల్లూరు, నెల్లూరు, కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, తూర్పుగోదావరి, తిరుపతి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో గురువారం అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. కుంభవ ృష్టిగా వర్షాలు కురిసే అవకాశం ఉన్న బాపట్ల, పల్నాడు, గుంటూరు, క ృషా?, ఎన్టీఆర్ జిల్లాల్లో వరదలు రావొచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**రైతులకు అందుబాటులో ఉండండి: అచ్చెన్న** అల్పపీడనం నేపథ్యంలో వర్షప్రభావిత ప్రాంత రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. భారీ వర్షాలు సంభవిస్తే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు

**రబీకి 23.08 లక్షల టన్నుల ఎరువులు: డిల్లీరావు** వచ్చే రబీ సీజన్లో పంటల సాగు అవసరాల కోసం రాష్ట్రానికి 23.08 లక్షల టన్నుల ఎరువుల్ని కేంద్రం కేటాయించినట్లు వ్యవసాయశాఖ డైరెక్టర్ డిల్లీరావు బుధవారం తెలిపారు. యూరియా 9.38, డీఏపీ 2.20, కాంప్లెక్స్ 9.50, ఎంవోపీ, ఎస్ఎసపీ లక్ష టన్నుల చొప్పున కేటాయించినట్లు చెప్పారు.

# శ్రీశైలం కళకళ

**ఏడు గేట్లు ఎత్తి నీరు దిగువకు విడుదల**



**నంద్యాల, విజయవాడ, ఆగస్టు 13** ఎగువ పరీవాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి భారీగా వరద వచ్చి చేరుతోంది. దీంతో శ్రీశైలం డ్యాం నీటితో కళకళలాడుతోంది. అధికారులు బుధవారం ఏడు క్రస్ట్‌గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 1,89,655 క్యూసెక్కుల నీటిని దిగువన నాగార్జునసాగర్‌కు విడుదల చేశారు. కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ ఉత్పాదన నిమిత్తం మరో 65,647 క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల, సుంకేసుల జలాశయాలతో పాటు హంద్రీ నుంచి మొత్తంగా 1,17,600 క్యూసెక్కుల మేర వరద శ్రీశైలం డ్యాంలోకి వస్తోంది. డ్యాం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా... బుధవారం రాత్రి 9 గంటలకు 882.50 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 201.5822 టీఎంసీలుగా ఉంది.

**ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద..** ప్రకాశం బ్యారేజీకి ఎగువ ప్రాంతాల నుంచి 2,96,177 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. దీంతో 70 గేట్లను పూర్తిస్థాయిలో ఎత్తి 3,97,250 క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. అవుట్‌ఫ్లో 3 లక్షల క్యూసెక్కులు దాటడంతో బ్యారేజీ వద్ద ఒకటో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మరోవైపు నాగార్జునసాగర్ నుంచి పులిచింతల ప్రాజెక్టుకు 2.75 లక్షల క్యూసెక్కుల వరద వస్తోంది. దీంతో తొమ్మిది గేట్లను నాలుగు మీటర్ల మేర ఎత్తి నీటిని దిగువన ప్రకాశం బ్యారేజీకి విడుదల చేస్తున్నారు.

# నరకానికి పోతావ్..

**ఇవే నీకు చివరి ఎన్నికలు కావొచ్చు**
**ఈ ముసలి వయసులో రామా క ృష్ణాఅనుకుంటే పుణ్యం అయినా దక్కుతుంది**
**సీఎం చంద్రబాబుకు జగన్ తిట్లు.. శాపనార్థాలు**
**పులివెందులలో ప్రజాస్వామ్యం మంటగలిపారని అవాకులు**

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల్లో పోలీసులు పచ్చచొక్కాలు వేసుకుని డ్యూటీ చేశారంటూ వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ నోరు పారేసుకున్నారు. 'ఇవే నీకు చివరి ఎన్నికలు కావచ్చు. ఈ ముసలి వయసులో రామాక ృషా?.. అనుకుంటే పుణ్యం అయినా వస్తుంది. ఇలా చేస్తే గనుక నరకానికి పోతా"రంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అవాకులు చెవాకులు పేలారు. కేంద్ర బలగాల పర్యవేక్షణలో పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికలను తిరిగి జరిపించేందుకు సిద్ధమా అంటూ చంద్రబాబుపై పొంతన లేని మాటలు మాట్లాడారు. డీఐజీ వ్యవస్థ మాఫియా ముఠాలా పనిచేస్తుందన్నారు. తాడేపల్లిలోని తన నివాసంలో బుధవారం 'ఎంపిక చేసుకున్న' మీడియాతో జగన్ మాట్లాడారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో అక్రమాలు జరిగిపోయాయంటూ.. కొన్ని ఫొటోలు, వీడియోలు ప్రదర్శించారు. ఈ సందరరేగా పోలీసు వ్యవస్థ, రాష్ట్ర ఎన్నికల సంఘం, సీఎం చంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, మాణిక్కం ఠాకూర్లపై ఆయన ఆరోపణలు గుప్పించారు. చంద్రబాబుకు తనకు నచ్చిన పోలీసు అధికారులను ఎంపిక చేసి ఉప ఎన్నికలను జరిపించారని జగన్ ఆరోపించారు. "డీజీపీ కోయ ప్రవీణ్ టీడీపీ మాజీ ఎంపీ అల్లుడు. పోలీసులు దగ్గరుండి రిగ్గింగ్ వేయించారు. పులివెందులలో 15 బూత్‌ల్లో వైసీపీ ఏజెంట్లే లేరు. చంబల్‌లోయ బందిపోట్లను మైమరిపించేలా దౌర్జన్యంగా చంద్రబాబు ఓట్లు వేయించుకున్నారు" అని ఆరోపించారు. చంద్రబాబును ఎవరూ లీడర్ అనరని.. ఫ్రాడ్‌స్టర్ అంటారంటూ అక్కసు వెళ్లగక్కారు.






**రాహుల్ నిజాయితీపరుడా?** కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీపై జగన్ తీవ్ర విమర్శలు చేశారు. 'రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు హాట్‌లైన్‌లో మాట్లాడుకుంటారు. అందువల్లే ఆంధ్రాలో దొంగఓట్లపై రాహుల్ మాట్లాడటం లేదు. రాష్ట్రంలోని కుంభకోణాలపై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్ నోరెత్తరు. కానీ, నాపై విమర్శలు చేస్తారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ పోరాటంలో తనను చేరమనడానికి అర్థం ఉండాలంటూ ఓ మీడియా ప్రతినిధిపై అసహనం వ్యక్తం చేశారు. దొంగ ఓట్లపై రాష్ట్ర ఎన్నికల సంఘం ముందు వాదనలు వినిపించామన్నారు. దేశంలో ఎక్కడైనా ఓట్లలో మోసం జరిగిందంటే ఏపీలోనే అత్యధికంగా ఉందని జగన్ అన్నారు. కన్నుమూసి తెరచేలోగా ఏడాదిన్నర అయిపోయిందని, మరో మూడున్నరేళ్లు ఇలాగే కన్నుమూసి తెరిచేలోగా అయిపోతాయన్నారు. 2029 ఎన్నికల్లో చంద్రబాబుకు డిపాజిట్లు రాకుండా పోతాయని శపించారు. ప్రజాస్వామ్యం చేయి జారిపోతే నక్సలిజం పుడుతుందని విశ్లేషించారు. డేంజరస్ సిస్టమ్ వస్తుందన్నారు. కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ఎన్నిక లు జరపించాలని డిమాండ్ చేశారు.

**ఈసీపై అవాకులు** రాష్ట్ర ఎన్నికల సంఘం డమ్మీ పాత్రను పోషిస్తోందని జగన్ అన్నారు. జడ్పీటీసీ ఉప ఎన్నికలను రద్దు చేయాలంటూ కోర్టుకు వెళతామని తెలిపారు. ఈ కక్షలూ కార్పణ్యాలు, దుర్మార్గాలు చంద్రబాబుకు చుట్టుకుంటాయంటూ శాపనార్థాలు పెట్టారు. ఈ మాదిరిగా ఎన్నికలు జరిగినట్లయితే.. ఎన్నికలు జరపడం ఎందుకని జగన్ అసహనం వ్యక్తం చేశారు. "రాష్ట్ర ఎన్నికల సంఘానికి సంపూర? అధికారాలు ఉన్నాయి. కొవిడ్ సమయంలో సగం ఎన్నికలు జరిగిపోయాక.. మిగిలిన ఎన్నికలను ఏడాది పాటు వాయిదా వేసింది. ఈసీకి ఉన్న అధికారం అది. కానీ, రాష్ట్రంలో ఎన్నికల సంఘం తనకున్న సంపూర? అధికారాన్ని వాడటం లేదు" అని వ్యాఖ్యానించారు. పులివెందుల, ఒంటిమిట్టలో ప్రజాస్వామ్యం కనిపించలేదని, వైసీపీ నేతలను పట్టుకుని "కాల్చి పారేస్తా..." అని డీఎస్పీ అనేస్థాయిలో పోలీసుల దౌర్జన్యాలు కొనసాగాయని జగన్ విమర్శించారు.

# ఎండైనా, వానైనా అగచాట్లే!



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయతీ తాటిబంద గ్రామానికి చెందిన ఓ గిరిజనుడు అనారోగ్యంతో బాధపడుతున్న కుమార్తెను జోరు వానలో నాలుగు కిలోమీటర్లు నడిచి ఆస్పత్రికి తీసుకెళ్లాడు. గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. తాటిబంద గ్రామానికి చెందిన సిదరి సత్తిబాబు కుమార్తె లక్ష్మి (8) రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. గ్రామానికి అంబులెన్సులు, వాహనాలు వచ్చే పరిస్థితి లేకపోవడంతో బుధవారం మధ్యాహ్నం కుమార్తెను ఎత్తుకుని సత్తిబాబు డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రయాణమయ్యాడు. బాలిక ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వైద్యులు వెంటనే నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి అం బులెన్సులో తరలించారు. చికిత్స అనంతరం బాలిక ఆరోగ్యం నిలకడగా ఉంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com